
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 30 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 118/ పేజీలు : 8 / వెల : రూ.5/-


బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం..



## విజనరీ లీడర్ మన చంద్రబాబు

- మండుటెండను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా పార్టీ శ్రేణులు తరలి వచ్చారు
- కడపలో మహానాడు నిర్వహిస్తున్నామంటే చాలా మంది ఆశ్చర్యపోయారు
- కడప తెలుగు దేశం కంచుకోట అని ఇప్పటికే ప్రజలు నిరూపించారు
- 2047నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలని చంద్రబాబు ప్రణాళికలు
- గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయి..
- ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తప్పుదారి పట్టారు
- యువతను మళ్లీ గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది
- హోం మంత్రి వంగలపూడి అనిత

నాడు పసుపు చొక్కా వేసుకున్నారని కేసులు పెట్టి బెదిరించిన నేపథ్యం నుంచి ఈ రోజు ధైర్యంగా పసుపు చొక్కా వేసుకుని, పసుపు టోపీ, జెండా పట్టుకొని కడప గడ్డపై కదం తొక్కిన ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని మంత్రి వంగలపూడి అనిత అన్నారు.

**కడప:** నాడు పసుపు చొక్కా వేసుకున్నారని కేసులు పెట్టి బెదిరించిన నేపథ్యం నుంచి ఈ రోజు ధైర్యంగా పసుపు చొక్కా వేసుకుని, పసుపు టోపీ, జెండా పట్టుకొని కడప గడ్డపై కదం తొక్కిన ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మహానాడు బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. మండుటెండను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా పార్టీ శ్రేణులు తరలి వచ్చాయన్నారు. "కడపలో మహానాడు నిర్వహిస్తున్నామంటే చాలా మంది ఆశ్చర్యపోయారు. కడప తెలుగు దేశం కంచుకోట అని ఇప్పటికే ప్రజలు నిరూపించారు. కడపలో ఇప్పటి వరకు మహానాడు నిర్వహించలేదు. ఈసారి నిర్వహిద్దామని సీఎం చంద్రబాబు, జాతీయ

..2వ పేజీలో

## పౌరుషాల గడ్డపై పసుపు జెండా...

# రెపరెపలాడుతోంది



### దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నాం
### మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం

- "తిరుమల తొలి గడప.. దేవుని కడప...
- దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి
- పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది
- 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం...
- 94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం
- ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ...
- జెండా పీకేస్తాం, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేరు
- వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు
- మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు
- ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు
- గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది
- ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది
- ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్

2 లో

**కడప:** దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. "తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోంది. 2024 లో మాస్ విక్టరీ మనందరం చూశాం.94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ అడుకునే పరిస్థితి.


## అతి త్వరలో పీఓకేను...

# స్వాధీనం చేసుకుంటాం..!!

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు


- పీవోకే ప్రజలు ఏదో ఒక రోజు ఖచ్చితంగా భారతదేశ ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారు
- అక్కడ చాలా మందికి భారతదేశంతో సంబంధం ఉందని, కానీ కొంతమంది తప్పుదారి పట్టించారు
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు
- ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం
- భారతదేశంతో పీఓకే ఏకీకరణ ఈ దేశ సాంస్కృతిక, సామాజిక,ఆర్థిక శ్రేయస్సుపై ఆధారపడి ఉంటుంది
- పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రజలు మన సొంతమని, మన కుటుంబంలో భాగం

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పీవోకే ప్రజలు ఏదో ఒక రోజు ఖచ్చితంగా భారతదేశ ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అక్కడ చాలా మందికి భారతదేశంతో సంబంధం ఉందని, కానీ కొంతమంది తప్పుదారి పట్టించారన్నారు. మన సొంత భాగం పిఓకె నుంచి తిరిగి వచ్చి నేను భారతదేశం అని చెప్పే రోజు ఎంతో దూరంలో లేదని అన్నారు.



పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్కడి ప్రజలు మనవాళ్లే అని అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అతి త్వరలో పీఓకేను స్వాధీనం చేసుకుంటామని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని రాజ్‌నాథ్‌సింగ్ పునరుద్ఘాటించారు. CII (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) వార్షిక వ్యాపార సదస్సు-2025 ప్రారంభోత్సవంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా, పీఓకేలో నివసిస్తున్న ప్రజల గురించి ఆయన

..2వ పేజీలో



## ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని..

# పునర్నిర్మిస్తున్నాం..!!

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

### కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయింది
### కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా..అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించాం

**కడప:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ... కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు. " అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం. విధ్వంస రాష్ట్రం పునర్నిర్మాణానికి పనిచేస్తున్నాం. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా. ఇటుక, ఇటుక

- అన్ని దారులు కడపవైపే ఉన్నాయి..పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది..కడప గడపలో మార్పు కనిపిస్తోంది
- అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు
- వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది
- 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి
- తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం..మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది
- విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన,భాజపా కూటమి ఏర్పాటు చేసి ప్రజలముందుకొచ్చాం
- 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం...విధ్వంస రాష్ట్రం పునర్నిర్మాణానికి పనిచేస్తున్నాం
- వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు...ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం
- కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు..ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం..
- జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి..వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి
- 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం..ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం
- రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు...గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి
- భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా...రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది..
- రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం..ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం..
- కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది..తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు

2 లో

పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదు" అని చంద్రబాబు అన్నారు. "ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ గడియలు. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి.

సూర్య



# అతి త్వరలో పీఓకేను స్వాధీనం చేసుకుంటాం..

**(మొదటిపేజి తరువాయి)** కీలక వ్యాఖ్యలు చేశారు. వారు ఏదో ఒక రోజు భారతదేశ ప్రధాన స్రవంతిలోకి ఖచ్చితంగా తిరిగి వస్తారని అన్నారు. అక్కడ చాలా మందికి భారతదేశంతో సంబంధం ఉందని, కానీ కొంతమంది తప్పుదారి పట్టించారన్నారు. పీఓకేలో నివసిస్తున్న మన సోదరుల పరిస్థితి ధైర్య యోధుడు మహారాణా ప్రతాప్ తమ్ముడు శక్తి సింగ్ లాంటిదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తమ్ముడు విడిపోయిన తర్వాత కూడా అన్నయ్య అతనిపై నమ్మకం ఉంచాడు. అతను తన అన్నయ్య గురించి చెప్పేవాడు, అతను తప్పుడు దారిని వదిలి తనంతట తానుగా సరైన దారిలో వస్తాడన్నారు రాజ్‌నాథ్. భారతదేశం ఎల్లప్పుడూ మంచిని కోరుకుంటుందన్న రాజ్‌నాథ్ సింగ్, మన సొంత భాగం పీఓకే తిరిగి వచ్చి నేను భారతదేశం అని, నేను తిరిగి వచ్చానని చెప్పే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. భారతదేశంతో పీఓకే ఏకీకరణ ఈ దేశ సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక శ్రేయస్సుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రజలు మన సొంతమని, మన కుటుంబంలో భాగమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అనే సంకల్పానికి కట్టుబడి ఉన్నామని, భౌగోళికంగా, రాజకీయంగా విడిపోయిన మన సోదరులు ఏదో ఒక రోజు వారి ఆత్మగౌరవంతో, ఆత్మ స్వరంతో స్వచ్ఛందంగా భారతదేశ ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని పూర్తి నమ్మకం ఉందని రాజ్‌నాథ్ సింగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఒక రక్షణ మంత్రిగా, భారతదేశం నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రయాణంలో, దేశ రక్షణ రంగం కూడా మొదటిసారిగా ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉన్నాను. గత దశాబ్దంలో ప్రభుత్వం తీసుకున్న అనేక కార్యక్రమాల కారణంగా,



భారతదేశ రక్షణ రంగం కొత్త శిఖరాలకు చేరుకుంది." అని అన్నారు. 10-11 సంవత్సరాల క్రితం మన రక్షణ ఉత్పత్తి రూ. 43,746 కోట్లుగా ఉండగా, నేడు అది రూ. 1,46,000 కోట్ల రికార్డును దాటిందని, ఇందులో ప్రైవేట్ రంగం రూ. 32,000 కోట్లకు పైగా దోహదపడటం గర్వకారణమని ఆయన అన్నారు. దీనితో, 10 సంవత్సరాల క్రితం వెయ్యి కోట్ల రూపాయల కంటే తక్కువగా ఉన్న మన రక్షణ ఎగుమతులు నేడు రికార్డు స్థాయిలో రూ. 23,500 కోట్లకు చేరుకున్నాయని ఆయన అన్నారు. నేడు, ఆయుధాలే కాదు, మన వ్యవస్థలు, ఉప వ్యవస్థలు, భాగాలు, సేవలు కూడా ప్రపంచంలోని 100 కి పైగా దేశాలకు చేరుకుంటున్నాయి. నేడు దేశంలో 16,000 కి పైగా MSMEలు రక్షణ రంగంతో ముడిపడి ఉన్నాయని రక్షణ మంత్రి అన్నారు. ఈ చిన్న కంపెనీలు వాటి ఉత్పత్తుల సరఫరా గొలుసుకు వెన్నెముకగా మారాయి. ఇవి మన స్వావలంబన ప్రయాణాన్ని బలోపేతం చేయడమే కాకుండా లక్షలాది మందికి ఉపాధిని కూడా అందిస్తున్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఆయన ప్రస్తావిస్తూ, నేడు మనం కేవలం యుద్ధ విమానాలు లేదా క్షిపణి వ్యవస్థలను తయారు చేయడం మాత్రమే కాదు, న్యూ ఏజ్ వార్‌ఫేర్ టెక్నాలజీకి కూడా సిద్ధమవుతున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో, మన స్వదేశీ వ్యవస్థలు శత్రువు ఏ కవచాన్ని అయినా ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని నిరూపించడం ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచాయన్నారు. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ సమయంలో, మేము మొదట ఉగ్రవాద స్థావరాలను, తరువాత శత్రువుల సైనిక స్థావరాలను, వైమానిక స్థావరాలను ఎలా నాశనం చేశామో చూశారు. మనం ఇంకా చాలా చేయగలిగేవాళ్ళం, కానీ బలం, నిగ్రహం మధ్య సమన్వయానికి ప్రపంచానికి ఒక గొప్ప ఉదాహరణను అందించామని ఆయన అన్నారు. స్వావలంబన అనే పతాకం కింద, నేడు మనం క్లిష్టమైన, సరిహద్దు సాంకేతిక పరిజ్ఞానాలలో కూడా నిరంతరం విజయాలు సాధిస్తున్నాము. AI, సైబర్ డిఫెన్స్, మానవరహిత వ్యవస్థలు, అంతరిక్ష ఆధారిత భద్రత రంగాలలో భారతదేశం పట్టు ఇప్పుడు ప్రపంచ వేదికపై దృఢంగా స్థిరపడుతోందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

## ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం..!!

**(మొదటిపేజి తరువాయి)** భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం" అని సీఎం ప్రకటించారు.

## పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది

**(మొదటిపేజి తరువాయి)** ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు..ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు" " సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం" అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## విజనరీ లీడర్ మన చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ .. కంకణం కట్టుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా ఎవరైనా సీఎం అయితే వచ్చే ఐదేళ్ల గురించి, రాబోయే ఎలక్షన్ల గురించి ఆలోచిస్తారు. అలాంటి వారిని పొలిటికల్ లీడర్ అంటారు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భవిష్యత్ గురించి 20 ఏళ్ల తర్వాత ఏం జరగబోతోందో ఆలోచించే వారిని విజనరీ లీడర్ అంటారు. ఆ విజనరీ లీడరే మన సీఎం చంద్రబాబు. 75 ఏళ్ల వయసు, 40 ఏళ్ల రాజకీయ అనుభవం.. ఈ రెండూ మేళవించుకొని 2047నాటికి ఆంధ్రపదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలని చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయి.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తప్పుదారి పట్టారు. అలాంటి యువతను మళ్లీ గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది" అని అనిత తెలిపారు.

## గద్దర్ ఫిలిం అవార్డులపై స్పందించిన అల్లు అర్జున్, ఎన్టీఆర్..

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 గద్దర్ ఫిలిం అవార్డులను ప్రకటించింది. కల్కి, లక్కీ భాస్కర్, రజాకార్ చిత్రాలకు పురస్కారాల పంట పండింది. ఉత్తమ నటుడు అల్లు అర్జున్ , పుష్ప2కి అవార్డు దక్కింది. 14 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సినిమా పురస్కారాలను ఇవ్వనుంది. జూన్ 14న హైదరాబాద్ హైటెక్స్‌లో 2024 గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానం జరగనుంది.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 గద్దర్ ఫిలిం అవార్డులను ప్రకటించింది. కల్కి, లక్కీ భాస్కర్, రజాకార్ చిత్రాలకు పురస్కారాల పంట పండింది. ఉత్తమ నటుడు అల్లు అర్జున్ , పుష్ప2కి అవార్డు దక్కింది. 14 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సినిమా పురస్కారాలను అందివ్వనుంది. జూన్ 14న హైదరాబాద్ హైటెక్స్‌లో 2024 గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానం జరగనుంది. విభజనకు కొన్నేళ్ల ముందు నుంచి సినిమా పురస్కారాలు పెండింగ్‌లోనే ఉండటంతో కొద్ది నెలల కిందట అవార్డులపై తెలంగాణ ప్రభుత్వం కమిటీ వేసింది. పూర్తి పారదర్శకంగా అవార్డుల ఎంపిక జరిగిందని జ్యూరీ చైర్మన్ జయసుధ, జ్యూరీ సభ్యులు టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ప్రకటించారు. పూర్తి పారదర్శకంగా అవార్డుల ఎంపిక జరిగిందని జ్యూరీ చైర్మన్ జయసుధ ప్రకటించారు. అవార్డుల విజేతలకు అభినందనలు తెలియ జేశారు.గద్దర్ అవార్డులపై స్పందించారు నటుడు అల్లు అర్జున్. ఉత్తమ నటుడిగా ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నాఅంటూ ట్వీట్ చేశారు.

## లిక్కర్ స్కామ్‌లో నిందితులు.. సిట్ కస్టడీపై నేడు కోర్టు నిర్ణయం

**విజయవాడ :** లిక్కర్ స్కామ్ కేసులో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ సిట్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టు గురువారం తీర్పు వెలువరించనుంది. ఈ కేసులో నిందితులు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని మూడు రోజులు.. అలాగే ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలంటూ సిట్ అధికారులు గతంలో ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీరి కస్టడీ పిటిషన్‌పై సోమవారం వాదనలు పూర్తయ్యాయి. దీంతో ఆ రోజు సాయంత్రం తీర్పు వెలువరిస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. కానీ ఈ సిట్ వేసిన పిటిషన్‌పై మే 29వ తేదీన తీర్పు వెలువరిస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ రోజు వీరిని సిట్ అధికారుల కస్టడీపై కోర్టు తీర్పు ఇవ్వనుంది. జగన్ ప్రభుత్వ హయాంలో పాత బ్రాండ్లను పక్కన పెట్టి.. జే బ్రాండ్లను అందుబాటులోకి తీసుకు వచ్చింది. దీంతో ఈ మద్యం తాగి చాలా మంది అనారోగ్యం పాలైయ్యారు. అంతేకాదు..వందలాది మంది మరణించారు. అదీకాక ఈ మద్యం విక్రయాలన్నీ ఆన్‌లైన్ చెల్లింపుల్లో కాకుండా.. నగదు రూపంలో జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ మద్యం తయారీ, విక్రయాలపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. ఈ మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయిస్తామని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు.

# గద్దర్ అవార్డులు..

**ఉత్తమ నటీనటులుగా అల్లు అర్జున్, నివేదా థామస్.. పూర్తి జాబితా ఇదే..**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న గద్దర్ ఫిల్మ్ అవార్డులను గురువారం ఉదయం జ్యూరీ ఛైర్ పర్సన్ జయసుధ ప్రకటించారు. ఎఫ్?డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన ఆమె.. దాదాపు 1248 నామినేషన్లను పరిశీలించి అనంతరం అవార్డు గ్రహీతల పేర్లను ప్రకటించారు.**

గద్దర్ అవార్డ్స్ మొట్టమొదటిసారిగా ప్రకటన చేయటం జరిగింది. మసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ లో గద్దర్ కమిటీ అవార్డులను ప్రకటించింది. ఇవి గద్దర్ పేరుపై ఇస్తున్న మొదటి సినిమా అవార్డ్స్. ఉత్తమ చిత్రంగా ప్రభాస్ కల్కి గద్దర్ ఫిలిం అవార్డు దక్కించుకోగా ఉత్తమ నటుడిగా పుష్ప 2 సినిమాకు గాను అల్లు అర్జున్ పొందారు. గద్దర్ ఫిలిం అవార్డ్స్ లో బెస్ట్ ఫిలిం గా మొదటి సినిమా కల్కి కాగా రెండో సినిమా పొట్టేలు, మూడవ ఉత్తమ సినిమా గా దుల్కర్ సల్మాన్ నటించిన లక్కీ భాస్కర్ చోటు సంపాదించుకుంది. డెబ్యూ సినిమా గా కమిటీ కుర్రోళ్ళు మూవీ గద్దర్ వార్డు దక్కించుకుంది. బెస్ట్ డైరెక్టర్ గా కల్కి సినిమాకు నాగ్ అశ్విన్ గద్దర్ ఫిలిం అవార్డు దక్కించుకోగా.. బెస్ట్ లీడింగ్ యాక్టర్ గా పుష్ప 2 సినిమాకు అల్లు అర్జున్ పేరు ప్రకటించారు. ఇక 35 చిన్న కథ కాదు సినిమాకు గానూ ఉత్తమ నటిగా నివేదా థామస్, బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ గా ఎస్ జె సూర్య%ూ% బెస్ట్ సపోర్టింగ్ నటిగా శరణ్య ప్రదీప్ కి అవార్డు దక్కింది. ఇక రజాకార్ సినిమాకి బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ గా భీమ్స్ సిసిరోలియోకి అవార్డు దక్కింది. బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ గా సిద్ శ్రీరామ్ నిజమైనా చెబుతున్న జనేజనా పాటకి గానూ దక్కింది. ఇక పుష్ప 2 సినిమాకి శ్రేయ ఘోషల్ కు బెస్ట్ ఫిమేల్ సింగర్ గా చోటు దక్కింది. బెస్ట్ కమెడియన్ గా సత్య, వెన్నెల కిషోర్ మత్తు వదలరా 2 సినిమాకు దక్కింది. స్పెషల్ జ్యూరీ అవార్డుగా దుల్కర్ సల్మాన్ రెండో అవార్డుగా అనన్య నాగళ్ళ, మూడో అవార్డు సుజిత్ అండ్ ప్రదీప్ కి, నాలుగో జూరీ అవార్డు ప్రశాంత్ రెడ్డి, స్పెషల్ జూరి మెన్షన్ గా మత్తు వదలరా 2 సినిమాకి హీరోయిన్ ఫరియా అబ్దుల్లాకు అవార్డు దక్కింది. ఇక ఇండస్ట్రీ రికార్డ్ గా నిలిచిన కల్కి సినిమా , పుష్ప 2 సినిమాలకు గద్దర్ అవార్డులలో స్థానం దొరకగా అనూహ్యంగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా వచ్చిన లక్కీ భాస్కర్ సినిమా ఎక్కువ విభాగాల్లో తెలంగాణ గద్దర్ సినిమా అవార్డుల లో స్థానం దక్కించుకోవడం విశేషం. నంది అవార్డులను గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డుగా మార్చిన సంగతి అందరికీ తెలిసిందే.

**గద్దర్ అవార్డుల పూర్తి జాబితా..**






14 ఏళ్ల తర్వాత అవార్డుల ప్రకటన
2024 ఉత్తమ మొదటి చిత్రం కల్కి
2024 రెండవ ఉత్తమ చిత్రం పొట్టేల్
2024 మూడవ ఉత్తమ చిత్రం లక్కీ భాస్కర్
ఉత్తమ దర్శకుడు - నాగ్ అశ్విన్ - కల్కి
ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ - పుష్ప2
ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ - పుష్ప2
ఉత్తమ నటి - నివేదా థామస్ -35
ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి -లక్కీ భాస్కర్
ఉత్తమ హాస్యనటులు - వెన్నెల కిషోర్, సత్య
ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య -దేవర
స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ - లక్కీ భాస్కర్
స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల - పొట్టేల్
స్పెషల్ జ్యూరీ అవార్డు-ఫరియా అబ్దుల్లా - మత్తు వదలరా2
ఉత్తమ బాలల చిత్రం - 35 ఇది చిన్న కథ కాదు
రజాకార్ చిత్రానికి ఫీచర్ హెరిటేజ్ విభాగంలో అవార్డు
ఉత్తమ కథా రచయిత - శివ పాలడుగు
ఉత్తమ పుస్తకం-రెంటాల జయదేవ్ - మనసినిమా పుస్తకం
ఉత్తమ గీత రచయిత - చంద్రబోస్

## ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

**కడప వేదికగా మహానాడు మొన్న ప్రారంభమైంది. ఈ మహానాడు ఈ రోజుతో అంటే.. మే 29వ తేదీతో ముగియనుంది. అనంతరం సీఎం చంద్రబాబు ఈ రోజు సాయంత్రం రాజధాని అమరావతికి చేరుకుంటారు.**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. శుక్రవారం న్యూఢిల్లీలోని తాజ్ హోటల్‌లో జరగనున్న సీఐఐ ఏజీఎం సమావేశంలో ఆయన పాల్గొనున్నారు. శుక్రవారం సాయంత్రం 4. 30 గంటల నుంచి 5. 30 గంటల మధ్య ఈ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. ఆ రోజు రాత్రి ఢిల్లీలోనే ఆయన బస చేయనున్నారు. ఇక శనివారం ఉదయం 10.00 గంటలకు న్యూఢిల్లీ నుంచి నేరుగా ప్రత్యేక విమానంలో రాజ మహేంద్ర వరం ఎయిర్ పోర్ట్‌కు ఆయన చేరుకోనున్నారు. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా



ముమ్మిడివరం మండలం సీహెచ్ గునేపల్లికి సీఎం చంద్రబాబు చేరుకుంటారు. ఆ గ్రామంలోని పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నారు. ఆ తర్వాత స్థానిక గ్రామస్తులతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. అనంతరం ఆ ప్రాంతంలోని పార్టీ కేడర్‌తో ఆయన భేటీ కానున్నారు. సాయంత్రం 5.15 గంటలకు ముమ్మిడివరం నుంచి ఆయన విజయవాడకు పయనమవుతారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు జూన్ 1వ తేదీ పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ఆ రోజు ఆదివారం రావడంతో.. ఒక రోజు ముందే ఈ పెన్షన్ పంపిణి జరగనుంది. మరోవైపు మే 27వ తేదీ కడప వేదికగా మహానాడు ప్రారంభమైంది. ఈ మహానాడు ఈ రోజుతో అంటే.. మే 29వ తేదీతో ముగియనుంది. అనంతరం ఈ రోజు సాయంత్రం కడప నుంచి నేరుగా ప్రత్యేక విమానంలో ఢిల్లీకి సీఎం చంద్రబాబు బయలుదేరి వెళ్లనున్నారు.

## ఏనుగుల బీభత్సం.. ఫారెస్ట్ అధికారులపై అటాక్


**తిరుపతి :** రాష్ట్రంలోని చిత్తూరు, తిరుపతి జిల్లాలో ఏనుగులు నానా హంగామా సృష్టిస్తుంటాయి. చేతికి వచ్చిన పంటలపై దాడి చేసి నాశనం చేస్తాయి. ఏనుగుల దాడిలో ఇప్పటికే ఎంతో మంది గాయపడగా.. పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఏనుగుల గుంపులను తరమిసేందుకు అటవీశాఖ సిబ్బంది కూడా ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ఏ క్షణం ఎక్కడి నుంచి గజరాజులు దాడి చేస్తాయో అని అక్కడి ప్రజలు వణికిపోతున్న పరిస్థితి. తాజాగా తిరుపతి జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. బోయిపల్లి అటవీప్రాంతంలో ఏనుగులు సంచరిస్తున్నాయి. డ్రోన్ కెమెరాల ద్వారా ఏనుగుల గుంపును గుర్తించిన అటవీశాఖ సిబ్బంది వాటిని అడవిలోనికి తరిమేసేందుకు ప్రయత్నిస్తూ ఉండగా అటవీశాఖ సిబ్బందిపై ఏనుగులు తిరగబడ్డాయి. దీంతో ఫారెస్ట్ సిబ్బంది ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరిగెత్తారు. ఏనుగుల దాడిలో ఇద్దరు గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మరోవైపు కోటకాడపల్లి, ఎలమంద, ఉప్పికాయపెంట గ్రామాల ప్రజలు పొలాల వద్దకు వెళ్లవద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం..

## ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు.. పలు జిల్లాలో ఎల్లో అలర్ట్!

**వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా మారింది. బాలాసోర్‌కు 180 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిన వాయుగుండం.. పశ్చిమబెంగాల్- బంగ్లాదేశ్ మధ్య తీరం దాటనుంది. ఈ నేపథ్యంలోనే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు వాతావరణ శాఖ భారీ వర్ష సూచన జారీ చేసింది.**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా మారింది. బాలాసోర్‌కు 180 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిన వాయుగుండం.. పశ్చిమబెంగాల్- బంగ్లాదేశ్ మధ్య తీరం దాటనుంది. ఈ నేపథ్యంలోనే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు వాతావరణ శాఖ భారీ వర్ష సూచన జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో ఏపీలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారుతున్నందున, అది తుఫానుగా మారే అవకాశముందని వాతావరణ శాఖ భావిస్తోంది. గురువారం మే 29న ఉదయం 11:30 గంటలకు సాగర్ ద్వీపం-ఖేపుపారా మధ్య పశ్చిమ బెంగాల్-బంగ్లాదేశ్ తీరాలను డీప్ డిప్రెషన్ దాటిందని %×వీణ% పేర్కొంది. సాయంత్రం వరకు ఇది ఉత్తర-ఈశాన్య దిశగా కదిలి, ఆ తర్వాత క్రమంగా బలహీనపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. వాయుగుండం ఫలితంగా తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కోల్‌కతాతో సహా బెంగాల్‌లోని అనేక జిల్లాలకు




ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సూచించింది. ఇక, ఇప్పటికే.. ఏపీలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఇప్పుడు వాయుగుండం ప్రభావంతో.. మరో 24 గంటల్లో ఉత్తర, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అల్లూరి జిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రెండు రోజులపాటు భారీ వర్షాలతోపాటు.. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కూడా వీస్తాయని వెల్లడించింది. ఏపీలోని 10 జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. గోదావరి, వంశధార, నాగావళి నదీ తీర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. నైరుతి రుతుపవనాలు విస్తరణతో తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లోనూ పలు చోట్ల వర్షం పడింది. తెలంగాణ వ్యాప్తంగా మరో రెండు రోజులుపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### సినిమా హాళ్ళల్లో ఆకస్మిక...

## తనిఖీలు నిర్వహించిన తహశీల్దార్

**ఎన్టీఆర్ బ్యూరో మే 29 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సినిమా థియేటర్ల తనిఖీలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం లో కూడా



తనిఖీలు చేయడం జరిగింది. నందిగామ లో లక్ష్మీ ప్రసన్న , విజయ టాకీస్ , మయూరి సినిమ హాళ్లను తహశీల్దార్ సురేష్ బాబు ఆకస్మిక తనిఖీలు చేశారు.సినిమా హాళ్ళ లో తినుబండారాలు, టికెట్ ధరలు, శానిటేషన్ తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టాలని డిప్యూటీ సీఎం . పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.సినిమా హాళ్ల లో రికార్డులను తహశీల్దార్ సురేష్ బాబు తనిఖీ చేశారు.ఈ నేపథ్యం లో మూడు థియేటర్ యాజమాన్యాలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. టికెట్ ధరలు, తినుబండారాలు అధిక ధరలకు విక్రయించినా సినిమా హాళ్ళ ల్లో పరిసరాలు, టాయిలెట్లు పరిశుభ్రంగా లేకపోయినా థియేటర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

### డివి నాయక్ అకాడమీ యాజమాన్యం పైన

## క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**విద్యార్థి కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి**

**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు**

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి కార్తిక్ డెడ్ బాడీ ఉన్న మార్చరీ ముందు ధర్నా**

**మహబూబాబాద్ మే 29 సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని డి వి నాయక్ అకాడమీ నిర్లక్ష్యం కారణంగా మరణించిన కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని




ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్తీక్ మృతదేహం ఉన్న మార్చరీ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి వి నాయక్ అకాడమీ విద్యార్థులకు సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఉండడం వల్లే కార్తీక్ విద్యుత్ షాక్ తో మరణించాడని మండిపడ్డారు.. పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ సరైన జాగ్రత్తలు తీసుకోకుండా విద్యుత్ మెయిన్ లైన్ పక్కనే అకాడమీ ఏర్పాటు చేసిందని తెలియజేశారు విద్యార్థి మృతి చెందగానే పారిపోయిన డివి నాయక్ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఇలా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డివి నాయక్ అకాడమీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి,జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు మురళి,శరత్,మహేష్, వినోద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు విజనరీ నాయకత్వం

## రాష్ట్రానికే మార్గదర్శకం


**ఎంపి కేశినేని శివనాథ్**

**ఎంపి కేశినేని శివనాథ్ రూ.25 లక్షలు విరాళం**

**అధ్యక్షుడి ఎన్నికైన సీఎం చంద్రబాబుకి ఎంపి కేశినేని శుభాకాంక్షలు**

**ఎన్టీఆర్ జిల్లా ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని**

**ఎన్టీఆర్ బ్యూరో మే 29సూర్య న్యూస్:** దేశ రాజకీయాల్లో మార్గదర్శకులైన నాయకుల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయకుడు ఒకరు.ఆయన విజనరీ



నాయకత్వం రాష్ట్రానికే కాదు దేశానికే మార్గదర్శకం అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. మహానాడు రెండో రోజు బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా మరోసారి సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికై ప్రమాణ స్వీకారం చేయటం పట్ల విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తన ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఎన్టీఆర్ జిల్లా ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎంపి కేశినేని శివనాథ్ శుభాకాంక్షలుతెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా అంకిత భావంతో పని చేస్తున్న నాయకుడు టిడిపి జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు నాయుడు అంటూ పేర్కొన్నారు.అభివృద్ధి విషయంలో సీఎం చంద్రబాబు దూరదృష్టి, పాలనలో పారదర్శకత, ప్రజలకు చంద్రబాబు నాయకత్వంపై వున్న నమ్మకం తెలుగుదేశం పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చాయన్నారు.పార్టీ అభివృద్ధితో పాటు కార్యకర్తల సంక్షేమం వారి ఎదుగుదలను ప్రోత్సహించే నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు.టిడిపి జాతీయ అధ్యక్షుడు గా సీఎంగా చంద్రబాబు తన రాజకీయ జీవితంలో అందించిన సేవలు తెలుగుప్రజలందరి గుండెల్లో నిలిచిపోతాయన్నారు.టిడిపి తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతూ రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా అశేష ప్రజాదరణ పొందిన నాయకుడిగా సీఎం చంద్రబాబు నాయుడు గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.మహానాడులో ఎంపి కేశినేని రూ.25 లక్షలు విరాళంతెలుగు దేశం పార్టీ భవిష్యత్తు నిధి కోసం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మహానాడులో పార్టీకి రూ.25 లక్షలు విరాళం అందజేశారు.మహానాడులో జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణాస్వీకారం చేసిన అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ భవిష్యత్తు అవసరాల కోసం.పార్టీ ఒకరిపై ఆధారపడకుండా వుండేందుకు విరాళాలు ప్రకటించిన వారి పేర్లు చదవటంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి తో పాటు పార్టీ అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

## విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షునిగా బాబావలి ఎన్నిక



**హిందూపురంమే 29సూర్య న్యూస్:** పట్టణంలో ఎన్ జి వో హెూమ్ కార్యాలయంలో విద్యార్థి సంఘం జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా నూతన కమిటీని 21 మందితో ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ అధ్యక్షునిగా బాబావలి ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్య బలోపేతానికి మరియు విద్యాను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులుకి జిల్లా కమిటీకి మరియు పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేశారు.

# దారి తొలగిస్తేనే కవులు వేలం..!

**మన్యం భూములకు వేలం నిర్వహించని అధికారులు**

**దారి తొలగించాలని అధికారులపై ఒత్తిడి.. రిజర్వాయర్ ట్యాంక్ సమీపంలో ఉన్న మాన్యం భూమి...రైతులు స్వతహాగా వేసుకున్నదారి**

**రుద్రవరం మే 29 సూర్య న్యూస్ :**









మన్యం భూమి వైపు వేసిన దారిని తొలగించాకే వేలం నిర్వహించాలని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దేవాదాయ శాఖ అధికారులపై ఒత్తిళ్లు . దీంతో ఖరీఫ్ సీజన్ ఆరంభమైనప్పటికీ అధికారులు మాన్యం భూములకు కౌలు వేలం నిర్వహించలేదు. మండల పరిధిలోని శ్రీరంగాపురం లో వెలసిన ఈశ్వర ,ఈశ్వరమ్మ స్వామి అమ్మవార్లకు సంబంధించి దాదాపు 18 ఎకరాల మాన్యం భూములు ఉన్నాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా కౌలు వేలం నిర్వహించాల్సి ఉంది. అయితే సంబంధిత అధికారులు వేలం నిర్వహించేందుకు చర్యలు చేపట్టలేదు. ఈ విషయంపై ఆరా తీయగా గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి సమీపంలో ఎస్ ఎస్ ట్యాంకు రిజర్వాయర్ పక్కనే రెండు సర్వే నెంబర్లలో ఉన్న 3,58 ఎకరాల మన్యం భూమి ఉంది. అయితే ఆ భూమికి రాకపోకలను సాగించేందుకు దారి లేక గతంలో కేవలం 2000 వేలు లేదా మూడు వేలు మాత్రమే వేలం ద్వారా వచ్చేది. ఆ భూములతో పాటు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి మద్దతు రైతుల పొలాలకు కూడా దారి లేక అవస్థలు పడేవారు. రెండేళ్ల క్రితం ఆ సమస్యను అధిగమించేందుకు రైతులు తమ సొంత ఖర్చులతో తమ పొలాలలోని కొంత స్థలాన్ని కేటాయించుకుని మట్టి రోడ్డును వేయించుకున్నారు. ఆ రోడ్డు మన్యం భూమి వైపు కూడా వెళ్లడంతో ఆ పొలానికి డిమాండ్ పెరిగింది. ఎకరానికి 15, వేల నుంచి 20, వేల వరకు వేలంపాట ద్వారా వస్తుంది . అయితే ప్రభుత్వం మారటంతో తమ అనుమతులు లేకుండా మాన్యం భూమి వైపు రోడ్డును ఎలా వేస్తారని వేసిన రోడ్డును తొలగించాకే కౌలు వేళలను నిర్వహించాలని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దేవదాయ శాఖ అధికారుల పై ఒత్తిళ్లు తీసుకువచ్చారు. దీంతో అధికారులు నిర్వహించలేక ఇటు రోడ్డును తొలగించలేక నలిగిపోతున్నారు. చేసేది లేక మట్టి రోడ్డును తొలగించేందుకు అవసరమైన ఖర్చును తామె భరిస్తామని అధికారులు వైసిపి మద్దతుదారులైన రైతుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. తమ పొలాలకు తాము సొంతంగా వేసుకున్న రోడ్డును ఎందుకు తొలగిస్తామని తొలగిస్తే ఊరుకోమని ఆ రైతులు భీష్మించారు. దీంతో ఆ పొలంతోపాటు మిగిలిన 15 ఎకరాల మన్యం భూములకు కూడా కౌలు వేలం నిర్వహించలేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో మాన్యం భూముల్లో పొదలు పెరిగి బీల్లుగా మారాయి. ఈ విషయంపై దేవదాయ శాఖ ఈవో రామాంజనేయ శర్మను వివరణ కోరగా రోడ్డు సమస్య ఉన్నది వాస్తవమేనని ఆ సమస్య కారణంగానే కౌలు వేలాలను నిర్వహించలేకపోయామని పోలీసుల అనుమతులు తీసుకుని వారి సమక్షంలోనే త్వరలోనే వేలాలను నిర్వహిస్తామని ఈవో వివరణ ఇచ్చాడు.

## ఇది మీకు తెలుసా...

**పెట్రోల్ బంకుల్లో ఇవి ఫ్రీ..!**

**నంద్యాల మే 29 సూర్య న్యూస్ :** పట్టణంలో మన చుట్టు ఉన్న పరిసరాల్లో అడుగడుకు పెట్రోల్ బంకులు ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసినప్పుడు ప్రజలకు కొన్ని





ఉచిత సేవలు అందించే నిబంధనలపై పెట్రోల్ బంకులు జారీచేస్తాయి. మనలో చాల మందికి పెట్రోల్ బంకుల్లో లభించే ఉచిత సేవల గురించి చాల మందికి తెలియదు. పెట్రోల్ బంకుల యజమానులు కూడ అవగాహన కల్పించరు. పత్రికల ద్వారా వారికి అవగా హన కల్పించాల్సిన అవసరం ఉంది.పెట్రోల్ బంకుల్లో లభి ంచే ఉచిత సేవల్లో ముఖ్యంగా ఫస్టేయిడ్ బాక్స్ ఉంటుంది. చిన్నపాటి ప్రమాదాలకు గురయినప్పుడు క్లినిక్ అందించే ఫస్ఎయిడ్ కిట్ను పెట్రోల్ బంకులోనే పొందవచ్చు. ప్రయాణాల్లో తలనొప్పి, జ్వరం, వాంతులు, విరేచనాలతో పాటు ఇతర ఇబ్బందులకు గురయిన వారికి పెట్రోల్ బంకుల్లో ఉచితంగా ఇచ్చే మందులను అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.వీటితో పాటు పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలి. త్రాగడానికి బాటిల్లో తీసుకెళ్లడానికి ఖచ్చితమైన మినరల్ వాటర్ సౌకర్యం కల్పించాలి. వాహనాల టైర్లకు ఉచితంగా గాలి నింపాలి. వీటిలో దేని విషయంలోనైనా అసౌకర్యం ఏర్పడితే సిపిజిఆర్ఎంఎస్-హెచ్ఎంఈ ఈవెబ్సైట్లో నేరుగా కేంద్ర ప్రభుత్వానికి కంప్లెయిట్ ఇవ్వవచ్చు ఇచ్చిన మరుక్షణం తక్షణ పరిష్కారం కూడ లభిస్తుంది. అలాగే బంకు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు దాని లైసెనన్ను రద్దుచేసే అవకాశం ఉంది. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

### యోగాంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో పాల్గొన్న

## జిల్లా జాయింట్ డైరెక్టర్



**కొవ్వూరు మే 29 సూర్య న్యూస్ :** జిల్లా జాయింట్ డైరెక్టర్ అప్పలకొండ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా లో ఉన్న అన్ని గ్రామాలను తిరుగుచు కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామాన్నిపరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖ వస్తున్నందున ప్రతీ వ్యక్తి యోగాంధ్ర సైట్ నందు నమోదు కావాలి అని అవకాశం ఉన్న వారు విశాఖ రావాలి అని అవకాశం లేని వారు వారి వారి సచివాలయాలలో పాల్గొవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఏ సిబ్బంది వాళ్లందరితో రిజిస్ట్రేషన్ పూర్తి చేయించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉప గణాంక అధికారి సోమరాజు, సహాయ గణాంక అధికారి జోడాల వెంకట్ ఉన్నారు .

### ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర ఆవరణములో...

## కొనసాగుతున్న అక్రమణలు

**రైల్వే కోడూరు మే 29 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన ఓబులవారిపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడను ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని రోజురోజుకీ పక్క గ్రామస్తులు అక్కడికి చేరుకొని



అక్రమిస్తూ వ్యాపారాలు బంకులు రోజురోజుకు చూస్తూ ఉంటే ఆసుపత్రిని కూడా ఆక్రమించే విధానంగా కనిపిస్తుందని ఓబులవారిపల్లి గ్రామానికి చెందిన అనేకమంది ప్రజలలో ఎక్కడ చూసినా ఆ నోట ఈ నోట వివే మాటలు కొద్ది నెలల నుంచి వినిపిస్తూనే ఉన్నాయి అంతేకాకుండా ఎన్నోసార్లు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్కు మరియు ఎంపీడీవోకు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు సర్పంచులకు పంచాయతీ సెక్రటరీ సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ వీరు పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అంటే ఎక్కడ ఆక్రమిస్తున్న వారికి అధికారులకు మధ్యలో ఉన్న సంబంధాలేటి ముక్కు ముళ్ళు చెల్లించుకోవటమా లేదా అనే విషయానికి ఎక్కడ చూసినా ఈ మాటలే వినిపిస్తున్నాయి అంతేకాకుండా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారాన్ని ఎన్నో దశాబ్దాలుగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారాన్ని అక్కడ లేకుండా తొలగించేందుకు ఆరోగ్య కేంద్రం లోకి వెళ్లే దారి దగ్గరికి చేర్చి ఎన్నో సంవత్సరాలుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారాన్ని మార్పిడి చేసేందుకు కొంతమంది ప్లాన్ వేస్తున్నట్లు కూడా కనిపిస్తున్నట్లు అనేకమంది ఎక్కడ చూసినా అనుకుంటూ ఉన్నారు అంటే ఇలాంటి వారి పైన చర్యలు తీసుకోరా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి ముందు భాగంలో పార్కింగ్ స్థలానికి ఉచ్చరా ఆ పార్కింగ్ స్థలంలో పొయ్యిల మంట వేయడము బంకులు పెట్టడం రోడ్డుమీదికి బండ్లు పెట్టటం చూస్తూ ఉంటే ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు కూడా దారి లేకుండా చేసే విధముగా ఉందని అనేకమంది గ్రామాల నుంచి వచ్చే ప్రజలు రోగులు చెప్పుకో దగుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమాదారుల పైన చర్యలు తీసుకొని ఆస్పట్లకు వెళ్లే వారికి పార్కింగ్ చేసుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అనేకమంది ప్రజలు పలువురి గ్రామాల ప్రజలు చెప్పుకోదలుచుకున్నారు.

### బక్రీద్ నమాజ్ కొరకు పట్టణంలోని జామియా మసీదులో

## సమావేశమైన ముస్లిం మత పెద్దలు

**ధర్మవరం మే 29 సూర్య న్యూస్** పట్టణంలోని జామియా మస్జిద్ కమిటీ సభ్యుల అధ్యక్షతన ధర్మవరంలోని అంజుమన్ కమిటీ సభ్యులు పట్టణంలోని వివిధ మసీదు ముస్లిం మత పెద్దలు



మరియు ఇమామ్ సహబ్ లు మౌలానాలు తో చర్చించి అందరి సమక్షంలో ఈ సంవత్సరం బక్రీద్ పండుగ నమాజ్ మునుపటి లాగే ఈ సంవత్సరం కూడా బెంగళూరు రోడ్ లోని కాలనీ ఈద్గా మైదానంలో మాత్రమే 07/06/25 అనగా శనివారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు నమాజ్ కొరకు జమాత్ నిలబడునని తీర్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరంలోని ముస్లిం సోదరులు పెద్దలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సమయానికి ముందే ఈద్గా మైదానంలో చేరుకోవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు వివిధ మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం

**యోగాను పురస్కరించుకొని చిప్పగిరిలో ర్యాలీ ..ఇన్చార్జి ఈవో పి ఆర్ డి బాలన్న**

**రాయలసీమ కోఆర్డినేటర్ మే 29 సూర్య న్యూస్** యోగాతో ఆరోగ్యం పదిలం అని ఇన్చార్జి ఈవోపీఆర్డి బాలన్న పేర్కొన్నారు. గురువారం కర్నూలు జిల్లా, చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయం నుండి ఎంపీడీవో అల్లా బకాష్ ,సూపరింటెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ర్యాలీగా చిప్పగిరి బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కోడలిపై అధికారులు యోగ వారోత్సవాలను పురస్కరించుకొని నినాదాలు చేశారు. అనంతరం ఇన్చార్జి ఓ పి ఆర్ డి బాలన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 25 నుండి జూన్ నెల 25 వరకు యోగ వారోత్సవాలలో అధికారులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు యోగాలో పాల్గొని ఆరోగ్యవంతులుగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సావిత్రి, పంచాయతీ కార్యదర్శులు సురేంద్ర, సుధీర్, సిసింద్రీ, నరసింహులు, నాయక్, యోగ మండల కోఆర్డినేటర్ మధు,తోపాటు ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య
శుక్రవారం 30 మే, 2025

# స్వర్ణ రథోత్సవానికి విశేష పూజలు

**శ్రీశైలం(దేవస్థానం) మే 29 సూర్య న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని గురువారం స్వర్ణ రధారూఢులైన శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు



జరిపించబడ్డాయి. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువ జామున శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, అన్నాభిషేకము, విశేష పూజలు నిర్వహించారు. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తర్వాత రధారూఢులైన శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి.ప్రధానంగా వర్షం కారణంగా స్వర్ణ రథోత్సవం నిలుపుదల చేయబడింది. అలాగే విశేష పూజల అనంతరము సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవం పూజలో ముందు పలు కళాబృందాలు కోలాటం, తప్పెటచిందు మొదలైన కళా రూపాలు ఏర్పాటు చేయబడ్డాయి. అలాగే పరివార పూజలలో భాగంగా గురువారము దత్తాత్రేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.

### నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు

# ఆనంద్‌కు ఘన సన్మానం

**గుంతకల్లు మే 29 సూర్య న్యూస్ :** ఇటీవల ఎమ్మార్పీఎస్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నికైన ఎల్లిపాయల ఆనంద్ ను స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లోని



సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోక భారతి ఆధ్వర్యంలో ఎల్లిపాయల ఆనంద్ ను శాలువ,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోక భారతి మాట్లాడుతూ ఎల్లిపాయల ఆనంద్ ఎమ్మార్పీఎస్ లో ఒక సాధారణ కార్యకర్తగా ఉంటూ గత 20 సంవత్సరా లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరియు జిల్లా నాయకులు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలలో పోరాటాలు చేశారు. అలాగే జాతి కోసమే కాకుండా ప్రజా పోరాటాలు కూడా చేశారని, ఆయన చేస్తున్న పోరాటాలను గుర్తించి గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నికచేయడం చాలా శుభ సందర్భంగా అలాగే మున్ముందు కూడా ఆనంద్ ప్రజా పోరాటాలు చేస్తూ మరిన్ని పదవులు అధిరోహించాలని పలువురు పేర్కొంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సమితి ధనరాజ్, టి.అమర్నాథ్, పామయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరుణ్, తలారి.ఆనందరాజు, ప్రవీణ్ కుమార్, నవ్యాంధ్ర టైలర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బట్నపాటు రామాంజనేయు లు,కె. మహేష్,అద్దిగేరి రవికుమార్, ప్రదీప్, కృష్ణ, నెట్టుకల్లు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మార్క్

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపుతో కదలిన సుమారు 20వేల మంది టిడిపి శ్రేణులు**

**200 బస్సులు ప్రతి మండలం నుండి 200 కార్లతో కోలాహలంగా మహానాడుకు తరలిన పసుపు సైన్యం**

**ముందస్తు ప్రణాళికతో టిడిపి శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రకట్టందీగా ఏర్పాట్లు**

**మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఉదయగిరి టిడిపి నేతల భారీ కటౌట్స్ ఫ్లెక్సీలు**

**ఉదయగిరి మే 29 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప గడపలో చేపట్టిన మహానాడులో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మార్క్ ప్రత్యేకంగా నిలిచింది. జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గం టిడిపి నేతలు, నాయకులు, కార్యకర్తలు,






అభిమానులకు మహానాడు ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపుతో, ఉదయగిరి కొండంత అభిమానాన్ని చాటుతూ, పసుపు సైన్యం సుమారు 200 బస్సులు, ప్రతి మండలం నుండి 200 కార్లలో సుమారు 20వేల మంది మహానాడు భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు, ముఖ్య నేతల ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత మంత్రి నారా లోకేష్ బాబు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. తెలుగుదేశం జిందాబాద్ అంటూ ఉదయగిరి హోరెత్తింది. ముందస్తు ప్రణాళికతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కార్యకర్తలకి, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహానాడు వద్ద భోజనం వసతి ఉన్నప్పటికీ, పి పి కుంట బద్వేల్ కి మధ్యలో హైవేకి పక్కన ఒక ప్రదేశంలో ప్రతి ఒక్కరికి ఆహార ప్యాకెట్లు మంచినీరు, మజ్జిగ, అందజేశారు. మహానాడుకు వెళ్లే క్రమంలోనే కాకుండా తిరిగి వచ్చేటప్పుడు కూడా అందరికీ ఆహారం, మంచినీరు, మజ్జిగ, అందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లును చేసి శభాష్ సురేష్ అనిపిస్తున్నారు. అంతేకాకుండా సురేష్ అన్న పిలుపుతో కదిలిన పసుపుదళం మహానాడు జరిగే ప్రాంగణంలో భారీ ఎత్తున కటౌట్స్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, జాతీయ స్థాయిలో ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిలిచారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ఇంత పెద్ద ఎత్తున మహానాడు పండుగ ఉదయగిరి నియోజకవర్గం లో జరగలేదని, ఒక్క పిలుపుతో కదలిన పసుపు సైన్యాన్ని చూసి సీనియర్ సిటిజెన్ల సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. నా ఒక్క పిలుపుతో భారీ ఎత్తున తరలివచ్చిన నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు నాయకులకు, టిడిపి నేతలకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహానందిశ్వరుడి లోని హుండీ ఆదాయం రూ.62.17 లక్షలు

**మహానంది మే 29 సూర్య న్యూస్:** సుప్రసిద్ధ మహానంది పుణ్యక్షేత్రంలో స్వయంభుగా వెలసిన మహానందీశ్వర సహిత కామేశ్వరి అమ్మవార్లకు 61 రోజుల్లో భక్తులకు



సమర్పించిన ఉండి కానుకలు 62,17,845 ఆదాయము అని ఈవో నల్లగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం దేవదా య శాఖ వెలుగోడు గ్రూప్ టెంపుల్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యం లో ఉండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ క్షేత్రంలో పాలు ఆలయాలతో పాటు అన్న ప్రసాదం, భూ సంరక్షణ ఇది హుండీలతో కానుకలు భక్తులు సమర్పించారు. ఈ హుండీ లెక్కింపు సేవా కార్యక్రమంలో ఏఈఓ వై మధు, పర్యేక్షకులు శశిధర్ రెడ్డి , నీలకంఠరాజు, దేవస్థానం సిబ్బంది, బాలాజీ సేవా ట్రస్ట్, తిరుమల బాలాజీ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ప్రకాష్ నగర్ లో కార్డెన్ సెర్చ్

**సరైన పత్రాలు లేని 100 మోటార్ సైకిళ్లను,18 ఆటోలు, 3కార్లు,ట్రాక్టర్ స్వాదీనం**

**కొంత మంది గంజాయి సేవించినట్లు గుర్తింపు, లోతుగా విచారణ:జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**మిర్యాలగూడ మే 29 సూర్య న్యూస్** పట్టణంలోని తొమ్మిదవ వార్డ్ ప్రకాష్ నగర్ లో తెల్లవారుజామున పోలీసులు కార్డెన్



సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో 280 మంది పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రకాష్ నగర్ లో జల్లెడ పట్టారు. వార్డులోని అన్ని కూడలిలో అష్టదిగ్బంధనం చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. కాలనీవాసులు,అద్దెకు ఉంటున్న వ్యక్తుల వివరాలు, ఆధార్ కార్డులను పరిశీలించారు.వాహనాల పత్రాలను క్షుణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 100 బైకులు, 18ఆటోలు, మూడు కార్లు,ఒక టాక్టర్,220 మద్యం బాటీళ్ల గల లక్ష రూపాయల సరుకును స్వాధీనం చేసుకున్నారు.జిల్లా



ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు చెప్పారు.యువత గంజాయి, మద్యం,గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను,పాత నేరస్తులను గుర్తించామని తెలిపారు. కొంతమందిని గాంజా టెస్ట్ నిర్వహించగా 8 మంది సేవించినట్టు టెస్టులో రిపోర్ట్స్ రావడం జరిగింది. వీరు ఎక్కడి నుంచి కొనుగోలు చేసి సేవించారనే దానిపైన విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. వీధులలో,ఇంటి ప్రదేశాల్లో




అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు.రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉన్నది. నెంబర్ ప్లేట్లను టింపరింగ్ చేసిన,నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపిన వారిపై కేసులు తప్పవని గట్టిగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజుతో పాటు వన్ టౌన్,టూటౌన్,రూరల్,ట్రాఫిక్,షీ టీం, సిఐలు,ఎస్ఐలు,ఏ ఎస్సైలు,పోలీస్ సిబ్బందిలు, పోలీస్ డివిజన్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

### మహానాడుకు తరలిన...

# టీడీపీ శ్రేణులు

**పాణ్యం మే 29 సూర్య న్యూస్:** కడపలో జరుగుతున్న 43వ మహానాడుకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద



ఎత్తున టీడీపీ శ్రేణులు గురువారం నాడు వాహనాలలో తరలి వెళ్లారు పాణ్యం మండల కేంద్రం నుండి రమణమూర్తి,బలపనూరు గ్రామం నుండి శివ శంకర్ రెడ్డి,నెరవాడ గ్రామం నుండి అమరసింహారెడ్డి, గోరుకొల్లు గ్రామం నుండి రవికుమార్, కౌలూరు గ్రామం నుండి భాస్కర్ రెడ్డి,కొనిదేడు గ్రామం నుండి రామ్ పుల్లారెడ్డి, కొత్తూరు గ్రామం నుండి మిలిటరీ సుబ్బారెడ్డి, గగ్గుటూరు గ్రామం నుండి మోహన్ రెడ్డి ఇతర గ్రామాల టిడిపి నాయకుల సారధ్యం లో గౌరు చరిత రెడ్డి పిలుపు మేరకు పెద్ద ఎత్తున కడప లో జరిగే మహానాడుకు తరలి వెళ్తున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాల నాయకులు మాట్లాడుతూ ఈ మహానాడుతో తెలుగు జాతి గుండె చప్పుడు యావత్తు ప్రపంచనీకి తెలుస్తుంది అని అన్నారు.తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుదిశాల వ్యాపింప చేసి తెలుగు జాతి కీర్తిని నిలబెట్టిన మహనీయు డు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.అదే బాటలోనే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నడుస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని నాయకులు అన్నారు.

### వైయస్.రాజారెడ్డి కి నివాళులర్పించిన

# వైయస్ కుటుంబ సభ్యులు

**ధైర్యం, సాహసం, పట్టుదలకు మారుపేరు వైయస్.రాజారెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**పులివెందుల టౌన్ మే 29 సూర్య న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి తండ్రి వైయస్.రాజారెడ్డి జయంతి సందర్భంగా వైయస్.విజయమ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్.షర్మిల, కడప పార్లమెంటు సభ్యుడు వైయస్.అవినాష్ రెడ్డి వేరు వేరుగా ఘనంగా నివాళు లర్పించారు. గురువారం రాజారెడ్డి 100 వ జయంతి సందర్భంగా స్థానిక వైయస్సార్ సమాధి వద్ద పూలమాలవేసి ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంత



వైయస్.షర్మిల, వైయస్.విజయమ్మ సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జన్మదిన కేకు ను కట్ చేశారు. అనంతరం చర్చిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వైఎస్.షర్మిల మాట్లాడుతూ రాజారెడ్డి ధైర్యం, సాహసం, పట్టుదల గల వ్యక్తి అని, వైయస్.రాజశేఖర్ రెడ్డిని రాజకీయంగా మలచిన ఘనత ఆయనదని అన్నారు. ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను తీర్చిన ప్రజా నాయకుడని అన్నారు. అంతేకాకుండా పులివెందుల పట్టణంలో ఆసుపత్రిని, డిగ్రీ కళాశాలను, మహిళ జూనియర్ కళాశాలను కట్టించి పేద ప్రజలకు విద్య, వైద్యాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, రవి వైసీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్ అభిమానులు పాల్గొన్నారు.

# జోరుగా నకిలీ పత్తి విత్తనాల దందా...!

**తొలకరికి ముందుగానే పలకరిస్తున్న నకిలీలు...!**

**తక్కువ ధర పేరిట మోసపోతున్న అన్నదాతలు**

**అధికారుల పర్యవేక్షణా లోపంతో పేట్రేగిపోతున్న నకిలీలు**

**నకిలీలను పట్టుకున్నా..నామమాత్రపు చర్యలుండటంతో..**

**భయం లేని నకిలీలు...!**

**మండలంలో గుట్టుగా ఇప్పటికే అమ్మకానికి సిద్ధమైన నకిలీ..!**

**తొలకరికి ముందే నకిలీ సీడ్స్ ను డంపు చేసిన నకిలీలు**

**సీజన్‌కు ముందే పల్లెలకు దళారులతో సరఫరా..**

**దళారులే సూత్రధారులు**

**రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని సొమ్ముచేసుకుంటున్న వైనం**

**ఇప్పటికే పలుచోట్ల నకిలీ పత్తివిత్తనాలను పొలాలలో**

**విత్తిన అమాయక రైతులు**

**అదుపుచేయడంలో అధికారులు విఫలం..షరా మామూలేగా**

**మోసపోతున్న రైతులు**

**కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్న నకిలీ**

**హొళగుంద మే 29 సూర్య న్యూస్ :** ఈసారి జిల్లాలో తొలకరి ముందుగానే పలకరించింది దీంతో కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలంలో ఎప్పటిలాగే రైతులు తొలకరి చినుకుల ఆరంభంతో తమ తమ పొలాలను చదును చేసుకుంటూ విత్తనాలను విత్తేందుకు షురూ అవుతున్నారు. రైతు బట్టిలో చిద్ది చేసి వేదాలకి దిగుబడి రూపంలో ఫలితం దక్కాలంటే ముందుగా విత్తనం ఎంపికలో అన్నదాతలు ఎంతో అప్రమత్తంగా ఉండాలి. తక్కువ ధరకు వస్తాయనో... లేదా ఉత్తర (అరువు) కు ఇస్తారను నాసిరకం నకిలీ విత్తనాలను నమ్ముకుంటే ముందు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. అయితే ప్రతిసారి దీనిపై రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నా... రైతులలో మాత్రం చలనం రావట్లేదు. తీరా తమ నష్టపోయాక లబోదిబోమంటూ సంబంధిత అధికారుల చుట్టూ తిరగటం వారు కూడా ఏమి చేయలేని పరిస్థితిలో చేతులు ఎత్తడంతో ప్రతిసారి రైతు నష్టాలను చవిచూస్తున్నాడు. అయితే ఇదంతా జరిగిన కూడా రైతులు మాత్రం తమ మంకుపట్టును వీడటం లేకపోవడంతో నకిలీ పతి విత్తన వ్యాపారులు మాత్రం రోజురోజుకు పేట్రేగుతో, వారి వ్యాపారం మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా దినదిన అభివృద్ధిగా విస్తరణ చెందుతుంది. అంతేకాకుండా ప్రతి గ్రామంలోనూ తమకంటూ ఓ ప్రత్యేక దళారిని ఏర్పాటు చేసుకుని మరి నకిలీ పతి విత్తనాలను యదేశ్చగా అమ్ముతున్నట్లు సమాచారం.

**తొలకరికి ముందే నకిలీ సీడ్స్ ను పెద్ద ఎత్తున డంపు చేసిన ఓ నకిలీ...** చిన్న సన్న కారు రైతులను గ్రామాలలో ఆసరాగా




చేసుకుని బ్రాండ్ విత్తనాలకు విరుద్ధంగా తక్కువ ధరకే ఎక్కువ దిగుబడి అని నమ్మబల్కుతూ ఇప్పటికే ఓ వ్యాపారి తొలకరికి ముందే పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాల డంపును దించినట్లు సమాచారం .గ్రామాలలో తమదైన శైలిలో ఇప్పటికే ఎన్నో ఏళ్లుగా ఎరువుల వ్యాపారం చేస్తూ లైసెన్సుడ్ డీలర్గా అవతారమెత్తి నకిలీ పత్తి విత్తన వ్యాపారానికి రారాజుగా ఏళ్ల తరబడి ఇలానే ఏలుకుంటూ వస్తున్నాడు. కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావటంతో మండలానికి అనుకున్న ఓ కర్ణాటక గ్రామంలో తమ స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని తన చీకటి వ్యాపారాన్ని చలామణి చేస్తున్నాడు. ఇప్పటికే కొంతమంది రైతులనే దళారులుగా ఏర్పాటు చేసుకుని చుట్టుపక్కల గ్రామాలలో నకిలీ పత్తి విత్తనాలను అంటగడుతూ రైతులను నిండా ముంచేందుకు పక్కాగా ప్లాన్లు వేస్తున్నాడు. అంతేకాకుండా ఈ నకిలీ విత్తన వ్యాపారాన్ని మండలానికి సీమితం చేయకుండా పొరుగు మండలాలకు సైతం విస్తరింప చేయటంలో ఈ వ్యాపారికి వెన్నతో పెట్టిన విద్య. అక్కడ కూడా దళారులతో ధంధా షురూ చేస్తూ ఏకంగా ఒక్క సీజన్లోనే కోట్లకు పడక విప్పటం ఈ వ్యాపారి తంతుగా మారింది. విడి విత్తనాలను తమకు నచ్చిన ఆకర్షణీయమైన ప్యాకెట్లలో ప్యాక్ చేసి నకిలీ విత్తనాలను నేరుగా రైతులకు అంటగడుతున్నారు. మార్కెట్లో లభించే బ్రాండెడ్ పత్తి విత్తనాల ధర కన్నా తక్కువ ధరను చూపుతూ చిన్న సన్న కారు రైతులే లక్ష్యంగా వాటిని అమ్ముతూ రోజులు గడుపుతున్నారు. ఇవేమీ తెలియని రైతు మాత్రం తాను నకలీదని తెలిసి తీసుకున్నా, తక్కువ ధర అని తెలిసినా, తీరా మోసపోయాక లబోదిబోమంటూ షరా మామూలే గా మోసపోతున్నాడు.

**నకిలీలపై అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో..పేట్రేగిపోతున్న నకిలీలు**

గతంలో ఎన్నోసార్లు ఇలాంటి నకిలీలను అటు పోలీసులు సంబంధిత అధికారులు పట్టుకున్న వారిపై నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో నకిలీ పత్తి విత్తన వ్యాపారులలో ఎలాంటి భయం భక్తి లేకుండా పోయిందని పలు రైతు సంఘాలు ప్రజా సంఘాలు దుయ్యబడుతున్నాయి. అంతేకాకుండా పెద్ద మొత్తంలో గతంలో జిల్లా కేంద్రంలోనే నకిలీలను తయారు చేసే యంత్రాలతో పాటు దొరికిన వారిపైచర్యలుఅంతంతమాత్రంగానే ఉండటంతో నకిలీలు అలానే ఉండిపోతున్నారని వారిపై కంట తుడుపు చర్యలు చేపడుతున్న అధికారులు సైతం తామేమి చేయలేని పరిస్థితిలో ఉన్నామని చెప్పటం... నకిలీ విత్తన వ్యాపారులకు వరంగా మారుతుంది.

**బ్రాండెడ్ విత్తనాలనే వాడండి రైతులకు వ్యవసాయ అధికారుల సూచన -వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్**

రైతులు బ్రాండెడ్ విత్తనాలను వాడాలని, లైసెన్సుడు విత్తన వ్యాపారుల వద్ద విత్తనాలనుకొని వారి నుండి రసీదును పొందాలని సీజన్ నందు తమ సిబ్బందితో కలిసి ఆయా గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని వ్యవసాయ అధికారి ఆనంద లోక్ దళ్ అన్నారు. అంతేకాకుండా ఇలాంటి బ్రాండెడ్ విత్తనాలు రసీదులను పొంది తీసుకున్న తర్వాత రైతు నష్టపోతే వారికి తప్పకుండా తగిన పరిహారం అందజేయబడుతుందని అందుకే రైతులు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న నకిలీల మాటలు నమ్మరాదని ఆయన అన్నారు. నకిలీలు ఉన్నట్లు తమకు సమాచారం అందిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు

### వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

**మిర్యాలగూడ మే 29 సూర్య న్యూస్ :** పట్టణ పరిధిలోని యాద్గార్ పల్లి గ్రామంలో రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.కృషి విజ్ఞాన కేంద్రం,గడ్డిపల్లి



సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి హైదరాబాదు నుండి ఐ.సి.ఏ.ఆర్ శాస్త్రవేత్తలు,కే.వి.కే-గడ్డపల్లిశాస్త్ర వేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ వానకాలంకి అనువైన పంటలు,అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్దతలు,నూతన సాంకేతిక పరిజ్ఞానం,యాంత్రీకరణ, భూసార పరీక్షలు,డ్రోన్ వినియోగం,తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.అలాగే నేరుగా విత్తే వరి సాగు గురించి వివరించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.తదుపరి కేవీకే పట్టు విభాగ శాస్త్రవేత్త టి మాధురి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఒకే పంట పై ఆధార పడకుండా ఇతర మార్గాలైన పట్టు పరిశ్రమ పై మొగ్గు చూపాలని కోరారు. భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉంది. వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. ఈ క్రమంలో డా జి ఆర్ రామకృష్ణ మూర్తి, ప్రిన్సిపాల్ సైంటిస్ట్, ఎన్ ఏ ఏ ఆర్ ఎంమ్, హైదరాబాద్ వారు మాట్లాడుతూ భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంట పై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానం లో భాగంగా వరితో పాటు, కూరగాయలు,పండ్ల మొక్కలు,పెరటి కోళ్లు, పశువులు,చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా బి నిర్మల,ప్రిన్సిపాల్ సైంటిస్ట్ మాట్లాడుతూ రైతులు హానికరమైన పురుగుమందులు, ఎరువులను వాడకుండా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయం చేయాలని సూచించారు.డా కె యన్ యామిని, ప్రిన్సిపాల్ సైంటిస్ట్, మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి వాతావరణానికి కాలుష్యం లేకుండా పంటలు పండించే విషయాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, గ్రామ పెద్దలు గాయం ఉపేందర్ రెడ్డి, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, మహబూబ్ అలీ, 75 మంది రైతులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని కాపాడాలి..

### టిడిపి మహాసభలో తీర్మానం చేయాలి:సిఐటియు

**రైల్వే కోడూరు మే 29 సూర్య న్యూస్:** జిల్లా లో మంగంపేట బెరైటీస్,అనుబంధ పరిశ్రమలు ఓబులవారిపల్లి మండలం రైల్వే కోడూరు మండలం లో ఉన్న సుమారు 175




స్థానిక బెరైటీస్ మిల్లులనుఆదుకోవాలనిఅందులో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి రక్షణ కల్పించాలని, సిఐటియు,జిల్లా అధ్యక్షులు,సిహెచ్ .చంద్రశేఖర్, కోడూరు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, గురువారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.కడపలో జరుగుతున్న, అధికార పార్టీ టిడిపి రాష్ట్ర మహాసభలు, చర్చించి తీర్మానం చేయాలని, డిమాండ్ చేశారు.ఒక ఎక్స్పోర్టు కంపెనీ కి సుమారు 1680 రూపాయలు ఉన్న ధరను సుమారు 1188 రూపాయలకు ధర తగ్గించి 60 లక్షల మెట్రిక్ టన్నులు కల్పించి, రైల్వే కోడూరు నియోజకవర్గం ఉన్న నిరుద్యోగులు, చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలు, మంగంపేట గని నిర్వాసిత ప్రజలు స్థానికంగా బ్యాంకు ల వద్ద అప్పులు తీసుకుని పల్వరైసింగ్ పరిశ్రమలు స్థాపించుకుని, అందులో ఒక మిల్లుకు50 మంది కార్మికులకు ఉపాధి కల్పించి, ఈ పరిశ్రమ మీద ఆధారపడి సుమారు 175 పల్వరైసింగ్ పరిశ్రమల యజమానులు, కార్మికులు జీవనం సాగిస్తుంటే, వీరికి ప్రత్యేక రాయితీలు ఇవ్వకుండా, చిన్న పరిశ్రమల వారికి ఒక టన్ను %జడణ% గ్రేడ్ కు 1680 రూపాయలు ఇస్తాము అని చెప్పడం చాలా అన్యాయం,ఒక ఎక్స్పోర్ట్ కంపెనీ కి ధర తగ్గించి ఇచ్చి,ఈ ప్రాంత స్థానిక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు, సుమారు 500 రూపాయలు ధర పెంచి ఇస్తామనడం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ను దివాలా తీయించడమే అన్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇలా ఒక్కొక్కరికి ఒక్కో ధర ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక మిల్లులకు, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ కింద, సబ్సిడీ ఇచ్చి, ఆదుకోవాల్సింది పోయి, గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం, రెండు రకాల ధరలు పెట్టి, ఒక ఎక్స్ పోర్ట్ పారిశ్రామికవేత్తకు, ధర తగ్గించి, మధ్యతరగతి, వ్యాపారస్తులకు, 500 రూపాయలు, ధర పెంచి, ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఒక్కొక్క మిల్లు పై, 50 మంది, కార్మికుల ఆధారపడి జీవిస్తున్నారు. స్పెసిఫిక్ గ్రావిటీ కూడా, మిల్లులకు 4.09 సిఎస్టి, ఇవ్వగా, ఎక్స్పోర్టకు,4.10, బి గ్రేడ్, స్పెసిఫిక్, గ్రావిటీ ఇస్తున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. 40 సంవత్సరాలు అనుభవం, ఉన్న, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రస్తుతం ఉన్న ధరపై, 10 శాతం, ధర పెంచి, పోటీ తత్వం పెరిగేలాగా, ధర పెరిగేలాగా, అందరికీ ఒకే రకం ధర కల్పించే విధంగా ఎందుకు అమలు చేయడం లేదని, అడిగారు. గతంలో, చిన్న పరిశ్రమలు ప్రోత్సాహం కోసం, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం, 40%, మిల్లులకు, 60 శాతం, ఎక్స్పోర్ట్ బయ్యర్లకు, బెరైటీస్, సరుకు సరఫరా చేసే విధంగా, జీవో ఇచ్చారని, దాన్ని అమలు చేయాలని కోరారు. చిన్న పరిశ్రమలకు, సబ్సిడీలు ఇచ్చి, ప్రోత్సహించాల్సింది పోయి, వాటిని, నష్టాలు పాలు చేసి, మూసివేతకి కారణం అవుతున్నారని, ఆందోళనవ్యక్తం చేశారు. ఇప్పటికే, మిల్లులకు, రాయి సరఫరా లేక, వంద మిల్లులు దాకా, మూతపడ్డాయని, కనీసం, కరెంటు బిల్లులు కూడా,కట్టుకోలేని పరిస్థితి ఉందన్నారు. ధర వ్యత్యాసం పై, హైకోర్టులో కేసు నడుస్తుండగా , రెండు రకాల ధరలు, ఎందుకు పెట్టారు, కౌంటర్ దాఖలు చేయాలని ఏపీఎండి యాజమాన్యాన్ని కోర్టు ప్రశ్నించింది. అంతవరకు టెండర్ ఓపెన్ చేయొద్దని, ఆదేశించిన, చట్టాన్ని గౌరవించకుండా, ఓ ఎక్స్పోర్ట్ కంపెనీకి 36,000 టన్నులు , సి అండ్ డి బెరైటీస్ ని మేనేజ్మెంట్, ఆదేశాలు ఇచ్చిందన్నారు, మిల్లు యజమానులు, అందులో పని చేసే కార్మికులు, వేలాది మంది రోడ్డున పడకుండా, ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రాకుండా, బరైటీస్ పరిశ్రమలకు ముడిసరికి ఇచ్చి, ఆదుకోవాలని స్థానిక నాయకులు మహానాడులో, తీర్మానం చేయించాలని చిన్న పరిశ్రమల పట్ల, కార్మికుల పట్ల, ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, నిరూపించుకోవాలని, తెలిపారు. బరైటీస్ మిల్లులు ,కార్మికులు చేసే న్యాయమైన హక్కుల కోసం చేసే పోరాటానికి,సీఐటీయూ అండగా ఉంటుందని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పార్టీ

### చంద్రబాబుతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యం...మహానాడులో సీఎంతో మేకల రవి యాదవ్

**రాయలసీమ కోఆర్డినేటర్ మే 29 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పార్టీ అని అలాంటి పార్టీ లో ఉండటం సంతోషంగా ఉందని, కడప మహానా డులో సీఎం చంద్రబాబుతో కలిసి మహానాడు సమావేశాన్ని తెలుగుతమ్ముళ్లంతా కలిసి నిర్వహించడం సంతోషించదగ్గ అంశమని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేకల రవి యాదవ్ పేర్కొన్నారు. 27 28 29 తారీకులలో నిర్వహించిన మహా నాడులో రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు తో పాటు టిడిపి సీనియర్ నేతలతో కలిసి మహానాడులో పాల్గొని పాలుపంచు కోవడం సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం రాయలసీమ సూర్య న్యూస్ తో టిడిపి యువ నా యకుడు మేకల రవియాదవ్ మాట్లాడుతూ ఆలూరు నియోజ కవర్గంలో వేదవతి,నగర డోన రిజర్వాయర్, తదితర అంశాల పై ముఖ్యమంత్రి దృష్టికి





తీసుకెళ్లి ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించినట్లు తెలియజేశా రు. ముఖ్యమంత్రి ఆలూరు సమస్యలను పరిష్కరించడానికి సానుకూలత తెలిపినట్లు వారు తెలియజేశారు. తెలుగుదేశం అంటే అభివృద్ధి అంటే తెలుగుదేశం అని నాన్పుడి ప్రజల్లో ఉందన్నారు. దీంతో ఆలూరు నియోజకవర్గం తో పాటు చిప్పగిరి మండల అభివృద్ధికి స్థానం కృషి చేస్తానన్నారు. ఇన్చార్జి వీరభద్ర సహకారంతో టిడిపి నాయకులకు కార్యకర్తలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. కడప మహానాడు పచ్చ జెండాలు తోరణాలతో హోరెత్తిందన్నారు.

### టిడిపి మహానాడు బహిరంగ సభకు బయలుదేరిన

# తెలుగు తమ్ముళ్లు

**పామిడి మే 29 సూర్య న్యూస్** మండలంలోని సొరకాయల పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కడపలో నిర్వహిస్తున్న మహానాడు



కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు బహిరంగ సమావేశం బహిరంగ సభకు వందలాది మంది కదలి పోయారు. గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన కుమారుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన రెండు బస్సుల యందు వందలాది మంది తెలుగు తమ్ముళ్లు వెళ్లారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను గుర్తించి గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు ప్రత్యేక చర్వతీసుకునే పామిడి మండలానికి బస్సులు కేటాయించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామయ్య,అబ్దుల్ ఖాదర్ బాషా,శంకర్, ఉసికేరప్ప లక్ష్మన్న సుబ్రహ్మణ్యం నాగయ్య వెంకట్రాముడు రామంజి కుల్లాయి తదితరుల నాయకుల ఆధ్వర్యంలో ఉక్కుమ్మడిగా బస్సులకు కదిలి వెళ్లారు.

### పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి

# నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ బ్యూరో మే 29సూర్య న్యూస్:** జిల్లా లో జగ్గయ్యపేటనియోజకవర్గం,నందిగామ మండలం, కొణమ్మాతకూరు గ్రామం ఆర్.సి.యం చర్చ్ నందు గ్రామానికి చెందిన మందా



సుబ్బారావు గోపమ్మ కుమార్తె వినిత వివాహ ప్రధాన కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. పెనుగం చిప్రోలు మండలం శివాపురం గ్రామానికి చెందిన ముక్కుపాటి నరసయ్య - నాగమ్మ కుమారుడు గోపి వివాహం సందర్భంగా ఆశీర్వదించిశుభాకాంక్షలుతెలియజేసినారు.పెనుగంచిప్రోలు స్నేహ గార్డెన్స్ నందు అనిగండ్లపాడు గ్రామానికి చెందిన కొలగాల వీరయ్య-వెంకట్రావమ్మ కుమార్తె కవితప్రధాన కార్యక్రమంలో పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.పెనుగంచిప్రోలు జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు లింగగూడెం గ్రామానికి చెందిన నారిశెట్టి నరసింహారావు-మంగమ్మ కుమారుడు, కుమార్తె ల నూతన వస్త్ర బహుకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వైఎస్ఆర్ సిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లగడపాటి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు లగడపాటి జనార్ధన్, అనిగండ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు యానాల సురేష్, లింగగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బరిగెల నాగరాజు, కొణమ్మాతకూరు గ్రామ సర్పంచ్ మేడా కోటేశ్వరరావు, రాష్ట్ర ఎం.పీ.పీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు ఏలూరి శివాజీ, నియోజకవర్గ కార్మిక విభాగ అధ్యక్షుడు మెండెం రామారావు, నందిగామ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మండెం వెంకటేశ్వరరావు, పెనుగంచిప్రోలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు రవి, పెనుగంచిప్రోలు పట్టణ పార్టీ అధ్యక్షుడు గుడిమెట్ల శంకర్, అనిగండ్లపాడు మాజీ సొసైటీ అధ్యక్షుడు పిడికిడి కోటేశ్వరరావు, మాజీ నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు దేవినేని రామారావు, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘనంగా

# రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శన

**పామిడి మే 29 సూర్య న్యూస్:** పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా బుధవారం రాత్రి పామిడి స్వరరాగ రాటల కళా సమితి ఉచిత శిక్షణాలయం ఆధ్వర్యం లో రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం దేవరాజు, గౌరవాధ్య క్షులు పుంజా కృష్ణారావు మాట్లాడుతూ కళాపితా మహుడు మాజీ ముఖ్య మంత్రి నటరత్న నవరస నటసార్వ



భౌముడు నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా పౌరాణిక నాటక ప్రదర్శనం ఇచ్చుట మా యొక్క అదృష్టమని, ఎన్టీఆర్ కూడా మొదట రంగస్థల నటుడేనని,ఆయన వల్ల రాములు కృష్ణుడు దుర్యోధనుడు కర్ణుడు రావణాసురుడు తదితర పాత్రలలో నటించి పురాణ పురుషుల రూపురేఖలను తెరపైకి తెచ్చిన మహా కలిపురుషుడని పేర్కొన్నారు. ఆయన మరణించిన సూర్యచంద్రులు ఉన్నంతవరకు చిరంజీవిగా వెండి తెర పైన చూస్తూనే ఉంటామని ఆయన జ్ఞాపకార్థమై ప్రభుత్వం సృజనాత్మక తెలుగు భాష సంస్కృతికశాఖచే రాష్ట్రవ్యాప్తంగా మాలాంటి నిరుపేద కళాకారుల సహాయార్థమై ప్రభుత్వం ఉచితంగా పౌరాణిక నాటక ప్రదర్శనములను మంజూరు చేసి ఆదుకొనుచున్నదని, ఇటు రంగస్థలంనకు, ఆటు సీనిరంగమునకు మరువని ఆదర్శ మూర్తి అని పేర్కొన్నారు.అటువంటి మహానటుడు భూమిపై పొట్టడు పుట్టబోడన్నారు.కళాకారులు రెండు నిమిషాల పాటు మౌనం వహించి నివాళులర్పించారు. నాటక ప్రదర్శనములు ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించడంకు మాకు సహకరించిన ఎంపీడీవో తేజోష్ణ,తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, సిఐ యుగంధర్ ఈఓ గోపాల్ ట్రాన్స్కో ఏ ఈ మధుసూదన్ రావు తదితర మండల స్థాయి అధికారులు అందరికీ ప్రత్యేకంగా మాయొక్క కళాభివందనములు తెలుపుకొనుచున్నామన్నారు. ఈ నాటకం నందు పంజా కృష్ణారావు పరమేశ్వర్ రెడ్డి చెన్నయ్య బెస్త.ఓబులేష్ ఎం దేవరాజు నరహరి నారాయణరెడ్డి ఆంథోనీ,అనిత కుమారి తదితరులు వారి వారి గాన నటనా చాతుర్యముతో ప్రజల హృదయాలను రమ్మింప చేశారని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

### మహానాడు కు తరలిన

# తెదేపా శ్రేణులు

**మహానంది మే 29 సూర్య న్యూస్** కడపలో నిర్వహిస్తున్న మహానాడు భారీ బహిరంగ సభకు తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. మహా నంది మండలం మాజీ తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు ఆధ్వర్యంలో తిమ్మాపురం నుంచి తెలుగు



దేశం కార్యకర్తలు, నాయకులు బయలుదేరి వెళ్ళారు.మహానంది నుంచి సుదర్శన్ రెడ్డి, పాశం రాజు, కైలాస్ , లక్ష్మీనారాయణ నాయకుల ఆధ్వర్యంలో బైకులపై బయలుదేరి వెళ్లారు, ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు మండలం అధ్యక్షులు అశోక్ , ఉల్లి నరేష్, పులిబండ్ల లక్ష్మయ్య , బోడెద్దుల ఆంజనేయులు, మీసేవ సుబ్బయ్య, ఆదాము భాష, రాముడు, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడప మహానాడుకు తరలిన ఆలూరు తెలుగు తమ్ముళ్లు

### 150 కార్లు,40 బస్సులలో నియోజకవర్గం మొత్తం మీద సుమారు 5వేలమందికి పైగా కడపకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు

**ఆలూరు (రూరల్) మే 29 సూర్య న్యూస్:** ఆలూరు తాలూకా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాలూకా ప్రజాభిమాన నాయకుడు బి.వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు...ఆలూరు తాలూకా టీడీపీ యువనేత గౌ.గిరిమల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరుమండలాల నుండి దాదాపు 150 కార్లు మరియు 40 బస్సులలో 5వేల మంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ లు,ఎంపిటీసీలు, జడ్పిటిసి,ఎంపిపిలు, మరియు రాష్ట్ర,జిల్లా మరియు తాలూకా స్థాయి వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు అలాగే తెలుగు యువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్,టిఎన్టియుసి, టిడిపి సోషల్ మీడియా మరియు మహిళా సంఘాలు, టిడిపి అనుబంధ సంఘాల పసుపు సైనికులు,కార్యకర్తలు అందరూ భారీఎత్తున కడపలో జరిగే మహానాడుకు బయలుదేరారు . అంతకుముందు ఆలూరు పట్టణంలో భారీ ఎత్తున తిరుమలేష్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కడప మహానాడు






వెళ్ళారు. గిరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుజాతి ఔన్నత్యాన్ని, తెలుగు భాషను దేశానికి చాటిచెప్పిన తెలుగుదేశం పార్టీ నేడు జాతీయ స్థాయిలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని, అలాంటి మహానాడు కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలతో వెళ్ళటం తమకేంతో సంతోషాన్నిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆరు మండలాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 30 మే, 2025

### జూన్ 8 న జరిగే బికేఎమ్ యు 3 వ మహా సభలు

# జయప్రదం చెయ్యండి

**బికేఎమ్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న**

**మహబూబాబాద్ మే 28 సూర్య న్యూస్:** బయ్యారం మండలం సంతులాల్ బోడ్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ కార్మిక సంఘం మండల మహాసభ బిచ్చనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ తోరూర్ డివిజన్ కేంద్రం (లయన్స్ క్లబ్) లో జూన్ 8న జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా 3 వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు కార్మికులకు కల్పించ దంలో అధికారుల వైఫల్యం చెందుతున్నారని అన్నారు. ఉపాధి కూలీలకు సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం అవినీతికి అడ్డాగా మారిందని, ఆధికారు లపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉపాధి, వ్యవసాయ కూలీలకు ప్రతి రోజు పనులు కల్పించాలని హెచ్చరించారు. జూన్ 8న తొర్రూర్ లో జరిగే జిల్లా మహాసభలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక నిర్ణయాలు తీసుకో బోతున్నామని అన్నారు. నిరంతరం వ్యవసాయ, ఉపాధి హామీ కార్మికులకోసం రైతాంగం కోసం, పేద ప్రజల కోసం పోరా టాలు చేసే వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఆదరించాలని అన్నారు. ఈ మహాసభ లను జిల్లావ్యాప్తంగా వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ గ్రామీణ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, నాదెండ్ల పద్మ నాయకులు గంగరబోయిన రాజు, రాజు కాంతమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.




## మహానాడుకు బయలుదేరిన పసుపు సైన్యం

**సీతారామపురం మే 29 సూర్య న్యూస్:** స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాత్మకంగా కడప గడ్డపై చేపట్టిన రాష్ట్రస్థాయి టిడిపి మహానాడు చివరి రోజు భారీ చివరి రోజైన గురువారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల ప్రకారం సీతారామపురం మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను ఆధ్వర్యంలో సీతారామపురం మండలం నుండి వందలాది వాహనాల్లో వేల మంది పసుపు సైన్యం తరలి వెళ్లారు. సీతారామపురం నుండి మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను లు పసుపు జెండా ఊపి మహానాడుకు భారీ వాహన సముదాయం తో ర్యాలీగా వెళ్లడం జరిగింది.





### కూటమి ప్రభుత్వం ఆర్డిటి మీద కక్షని

# విరమించుకోవాలి

**ఎన్నో వేల మంది విద్యార్థులకు భవిష్యత్తును ప్రసాదించిన ఘనత ఆర్డిటిదే**

**ఆర్డిటి సెట్ నిలుపుదల, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే**

**సేవ్ ఆర్డిటి - సేవ్ అనంతపూర్ దీక్ష చేపట్టిన మాజీ ఎంపీ తలారి రంగయ్య**

**ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ నిధులు నిలుపుదల ముమ్మాటికి కూటమి ప్రభుత్వ కక్షనే**

**ప్రధానమంత్రిని కుటుంబంతో కలిసిన మంత్రి నారా లోకేష్ కి ఆర్డిటి సమస్య కనబడలేదేమో: చంద్రశేఖర్ యాదవ్**

**అనంతపురం మే 29 సూర్య న్యూస్:** అనంతపురం జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య వారి కార్యాలయం నందు ఆర్డిటి సంస్థ పరిరక్షణకై సేవ్ ఆర్డిటి–సేవ్




అనంతపురం దీక్షని చేస్తున్న మాజి ఎంపీ తలారి రంగయ్యకు వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ తో కలసి నాయకులు మద్దతు తెలిపారు. చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎనలేని సేవ చేశారని దళిత,గిరిజన,బడుగు,బలహీన వర్గాలకు అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అంతేగాక ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేదల కోసం కార్పొరేట్ ఆసుపత్రులలో దక్కని వైద్యం కూడా ఈరోజు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఇంతకాలం అందించారని పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల కోసం కార్పొరేట్ కాలేజీలలో విద్యాభ్యాసం కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేసి వేలాది మంది విద్యార్థులను విద్యార్థినీలను ఆర్డిటి సంస్థ ముందుకు వచ్చి చదివించిందని అలాంటి ఆర్డిటి సంస్థకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్ సి ఆర్ ఏ నిలుపుదల చేయడంతో కొన్ని సంవత్సరాలుగా పేదలకు సంజీవినిలా ఉన్న ఆర్ డి టి సంస్థ సేవలు నిలుపుదల కావడంతో ఎంతోమంది పేదలు, విద్యార్థులు నష్టపోతారని ఇప్పుడు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉన్నదని విద్యార్థి నాయకులు కూటమి ప్రభుత్వంపై వాపోయారు తలారి రంగయ్య గారు మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితులు ఉండకూడదనే ఉద్దేశంతో జూన్ 4 నుంచి 16 రోజులపాటు నిర్విరామంగా ఆర్డిటి ప్రారంభమైన చోటు గోంచి తాండ నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గం అన్ని మండల కేంద్రాలలో పాదయాత్ర మొదలు పెట్టనున్నారని ఇది పార్టీలకతీతంగా అందరి కోసం చేస్తున్న పాదయాత్రయని ఈ పాదయాత్రలో మేధావులు, ప్రజాసంఘాలనాయకులు,ఉద్యమకారులు,విద్యార్థి, యువజన నాయకులు అందరూ తరలిరావాలని ఆర్డిటికి నిధులను ఆపిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వంకి బుద్ధి వచ్చేలా ఈ ఉద్యమం సాగాలని కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి అనంతపురంకి జీవనాడిలా ఉన్నటువంటి ఆర్డిటికీ ఇవ్వాల్సిన అనుమతులు ఇచ్చేవరకు ఉద్యమాల బాట తప్పదని తలారి రంగయ్య తెలియజేసారు. కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి కార్యదర్శులు అశోక్,గంగ శివుడు యాదవ్ నగర కార్యదర్శులు ఫయాజ్,రఫీ రాహుల్ రెడ్డి, కార్తీక్, మహమ్మద్ భాష ఇంటలెక్చువల్ విభాగపు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి తనీషా జడ్పీటీసీ గుగ్గిళ్ళ నాగరాజు దాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయండి

**అధికారులను హెచ్చరించిన గోరక్ష ప్రముఖులు**

**రాజమహేంద్రవరం మే 29సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో గోరక్ష చట్టం 1977 నుంచే అమలులో ఉన్నప్పటికీ, అధికార యంత్రాంగం దాని అమలుపై కనీస పట్టింపును చూపడంలేదని ఉత్తరాంధ్ర గోరక్ష ప్రముఖుడు సుబ్బారాయుడు, తూర్పుగోదావరి జిల్లా గోరక్ష ప్రముఖుడు దినేష్ వైష్ణవ్, విశ్వ హిందూ పరిషత్ కార్యదర్శి అనంత్ మండిపడ్డారు. బుధవారం తూర్పుగోదావరి ఎస్పీ నరసింహ కిషోర్, ఆర్టీవో సురేష్ బాబు లకు వినతిపత్రం అందజేశారు. గోరక్ష టీమ్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ %-% "1977లో రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసింది గోవును రక్షించేందుకు, కానీ నేటికి అధికారుల అలసత్వం వల్ల అది కేవలం కాగితాల పైనే మిగిలిపోయింది. ప్రభుత్వ పాలనపై ప్రజలకు ఉండే గౌరవాన్ని, నమ్మకాన్ని వదులుకునేలా అధికారుల వ్యవహారం ఉంది. బలమైన ఎద్దులు, పాలిచ్చే ఆవులు, నిగుర్ల దూడలు కూడా నిర్ధాతంగా వధించబడుతున్నాయి. ఇది నేరం కాదు అనిపించేలా అధికారుల మౌనమే బలవంతంగా గో




హత్యలకు దారితీస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 48 నిబంధనలను గౌరవించండి: భారత రాజ్యాంగం ఆదేశించిన ఆర్టికల్ 48 ప్రకారం, పశువుల సంరక్షణ ప్రభుత్వ బాధ్యత. అయినప్పటికీ రాష్ట్రంలో గోవధశాలలు గుట్టుచప్పుడు కాకుండా, కొన్నిచోట్ల అధికారుల తప్పుడు విధానం తో నడుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. బక్రీద్ వంటి ప్రత్యేక సందర్భాల్లో గో హత్య మరింత పెరుగుతుండటం అత్యంత కలకలం రేపే అంశమని, ఈ సమయంలో అధికారులు నిష్క్రియత వహిస్తే, ప్రజలు నేరుగా సమాజ రక్షణ కోసం ఉద్యమించే పరిస్థితి వస్తుందన్నారు.

**తక్షణం చర్యలు తీసుకోండి –లేదంటే ఉద్యమం:** గోచర భూములపై ఉన్న ఆక్రమణలను తొలగించాలి. ప్రతి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో గోశాలలు ఏర్పాటు చేయాలి. గుర్తింపు పొందిన గోశాలలకు తగిన నిధులు మంజూరు చేయాలి. ముఖ్యంగా – చట్టవిరుద్ధంగా గోవధ చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోకపోతే,గోరక్ష సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి దిగే అవకాశం ఉందని ఈసారి ప్రజలు చూస్తూ ఊరుకోబోరని స్పష్టం చేశారు.

## పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన

**మహానంది మే 29 సూర్య న్యూస్** పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఎస్సీ మహిళలకు పోషకాహార మరియు ఆర్థిక సాధికారత అనే పథకంలో భాగంగా పాణ్యం మండలం



బలపనూరు గ్రామానికి చెందిన మహిళలకు పుట్టగొడుగుల సాగులో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకానికి 28 నుంచి 35డిగ్రీల ఉష్ణోగ్రత, 85 నుంచి 95శాతం తేమ ఉండే విధంగాచూసుకోవాలన్నారు. పాలపుట్టగొడుగులను మార్చి నుంచి సెప్టెంబరు వరకు , పుట్టగొడుగులను అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు సాగు చేసుకోవచ్చునన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పుట్టగొడుగుల పెంపకంలో చేపట్టవలసిన వివిధ ముఖ్యమైన అంశాలపై ప్రాక్టికల్ గా నేర్పించడం మరియు వివరించడం జరిగిందన్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారికి న్యూటిసినల్ల్ కిట్లను బ్యాగులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ విజయభాస్కర్, డాక్టర్ జి ఫరీదా, డాక్టర్ ఎం గురివిరెడ్డి , డాక్టర్ టి గణేష్ బలపనూరు గ్రామ వి ఏ ఏ రేష్మ, బోధన మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఓబుళరెడ్డి నరసింహారెడ్డి నేత్రదానం

## ఇద్దరు అంధుకు చూపు

**వేముల మే29సూర్య న్యూస్:** మండలం నారేపల్లి గ్రామానికి చెందిన ఓబుళరెడ్డి నరసింహారెడ్డి (86 సంవత్సరాలు) మరణించడం తో ఆయన కుమారులు ఓబుళరెడ్డి, నరసింహా రెడ్డి, కుమార్తె లు లక్ష్మీ నరసమ్మ, భాగ్య లక్షుమ్మ, కోడళ్ళు నాగలక్షుమ్మ, గంగాదేవి, అల్లుడు నాగభూషణ రెడ్డి, లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు, లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ ,తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు తో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం పై అవగాహన కలిగి 709320 4537 లేదా 9966509364 లకు సమాచారం అందించి మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు వచ్చి అంధ రహిత సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



### జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో

# మూడు నెలల పొడిగింపు

**విజయవాడ మే29సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శు క్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.

### మంగాపురంలో రోడ్డు నిర్మాణం

## పూర్తి చేయాలి,- బంటు వెంకటేశ్వర్లు

**వేములపల్లి మే29 సూర్య న్యూస్:** మండలంలోని సల్కునూరు గ్రామం నుండి మంగాపురం వరకు రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు



వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంగాపురం సిబిఐ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లాల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గ్రామ శాఖ సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి జిల్లా యాదగిరి మాట్లాడారు భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ అని ఈ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిందన్నారు100 సంవత్సరాలలో భూమిలేని ఎంతోమంది పేదలకు లక్షల ఎకరాలు ప్రభుత్వ భూమిని పంచి వారికి అండగా నిలబడిందని అన్నారు, ఈ సందర్భంగా జూన్ 7న జరిగే మండల మహాసభకు మండలంలోని కమ్యూనిస్టు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి గ్రామ శాఖ రైతు సంఘం కార్యదర్శి మద్దిరాల వెంకటరెడ్డి, మాతంగి సత్యం, మున్నయ్య, యాదయ్య, రంగయ్య, వెంకన్న, స్వామి ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్స్ సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోండి

**జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల మే 29 సూర్య న్యూస్:**

వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తునవ్యవసాయానికివినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ. 2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలాకూడాప్రణాళికరూపొందించుకోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ. 3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు వివరించారు. అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఎమ్పీటిసి, జెడ్పీటిసి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### మహానాడుకు మంగంపేట జన సమీకరణతో

## తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**రైల్వే కోడూరు మే 29 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలోకడప జిల్లాలో జరుగుతున్న టీడీపీ 44వ మహానాడుకు సభకు ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామం నుంచి రాజంపేట పార్లమెంటు కార్యదర్శి హనుమలగుండం చంద్రమోహన్ సీనియర్ నాయకులు కల్లా చలపతి ఓబులవారిపల్లె మాజీ వైస్ గోనిపాటి చెన్నరాయుడుల ఆధ్వర్యంలో మంగంపేట తెలుగుదేశం నేతలు యువకులు అభిమానులు తెలుగుదేశం పార్టీ జెండాను స్కరించి మహానాడుకు తరలి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో గోనిపాటి వేణుగోపాల్ సునీల్ పాల్గొన్నారు.



### కడప మహానాడులో పలువురు ముఖ్య నేతలను కలిసిన

## సిబిఎన్ ఆర్మీ మోయిాన్

**హొలగుంద మే 29 సూర్య న్యూస్:** కడపలో గత మూడు రోజులుగా జరుగుతున్న టిడిపి మహానాడు కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ మోయిన్ తెలుగుదేశం పార్టీలోని ముఖ్య నాయకులను, మరి యు మహిళా నాయకు రాళ్లను కలిసి మండల సమస్య లపై చర్చిం చినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యంగా మండలంలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. మండలంలో ముఖ్యంగా పలు రహదారులు లేక మండలానికి రాకపోకలు ఇబ్బందికరంగా మారాయని వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపినట్లు పేర్కొన్నారు.





### విత్తన వేరుశనగ కోసం రైతులు

## రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**ఏఓ అన్వేష్ కుమార్**

**శింగనమల మే 29 సూర్య న్యూస్ :** మండలానికి ఖరీఫ్ -2025 సంవత్సరంనకి సంబంధించి 1400 క్వింటాళ్లు కే6 వెరైటీ , టిసిజియస్ - 1694 వెరైటీ ,100 క్వింటాళ్లు వెరసి 1500 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనం కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. పెరవలి, వెస్ట్ నరసాపురం, రాచేపల్లి, ఆకులేడు, సోదనపల్లి, శింగనమల, సలకం చెరువు రైతు సేవా కేంద్రాలకు 701.4 క్వింటాళ్లు కే6 వెరైటీ రావడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు నేటి నుండి రైతులకు రాయితీ వేరుశనగ విత్తన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ఏఓ తెలియజేశారు.








## ఘనంగా ర్యాలీ ఉమా సోమలింగేశ్వర స్వామి కళ్యాణం

**ఆత్రేయపురం మే 29సూర్య న్యూస్:** ఘనంగా సోమలింగేశ్వర స్వామి కళ్యాణం జరిగింది.గురువారం ర్యాలీ గ్రామం గుడిమెరకవీధి లో పార్వతీ సమేత ఉమా సోమ లింగేశ్వర స్వామి ఘనంగా నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ స్తులు తెలిపారు. ముందుగా స్వామివా రిని గ్రామ వీధిలో ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటల నుండి కళ్యాణం నిర్వహిస్తామని వారు తెలిపారు.



### మెరుగైన వైద్యంకోసం పదివేల...

## ఆర్థిక సహాయం అందించిన వెంకట రమణ

**శింగనమల మే 29 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని గురుగుంట్ల గ్రామానికి చెందిన నారాయణ కుమారుడు నాగార్జునకు మెరుగైన వైద్యంకోసం వైసిపి నాయకులు నాగులగుడ్డం దాసరి వెంకట రమణ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం సోములదొడ్డి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో నాగార్జున గాయపడగా మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఓబుళపతి,ఆదినారాయణ, హరి, రామంజి,పవన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటరాముడు వర్ధంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమం

**యాడికి మే 28 సూర్య న్యూస్:** మండలంలోని కమలపాడు రోడ్డు గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కీ"శే" కొంగనపల్లి వెంకటరాముడు 4వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య కొంగనపల్లి నాగమణి, పెద్ద కుమారుడు గోపాల్, కోడలు అంజలి, చిన్నకుమారుడు వేణు, కోడలు లలిత,మనవళ్లు యస్మిత్ రాజ్, పునీత్ రామ్ వీరి కుటుంబము దాతృత్వముతో మంచి విందు ఏర్పాటు చేయించి ఆశ్రమంలోని నిరాశ్రయులను ప్రేమించి అన్నదానం చేశారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



## రైతులకు పత్తి విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే ఇవ్వాలి – ఏవో ఆనంద్ లోకదళ్

**హొలగుంద మే 29 సూర్య న్యూస్:** మండలంలోని పలు లైసెన్స్ విత్తన వ్యాపారులు రైతులకు ఎంఆర్పి ధరలకే విత్తనాలను అమ్మాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మండలంలోని విత్తనాలు ఎరువులు పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, వారి నుండి పత్తి కంది తదితర విత్తనాల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం విశాఖపట్నం ల్యాబ్ కు పంపుతామని అన్నారు. విత్తనాలు విక్రయాలకు సంబంధించి రికార్డులను స్టాక్ రిజిస్టర్ లను గెలుబుక్లను వివిధ కంపెనీలకు చెందిన విత్తన ఆధీకృత సర్టిఫికెట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు అమ్మే దుకాణ డీలర్లు విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులను చెల్లించాలని ఎవరైనా విత్తన దుకాణదారుడు పత్తి విత్తనాలను ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొని వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే రైతులు కూడా విత్తనాలు ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన తర్వాత తప్పనిసరిగా బిల్లును తీసుకొని వాటిని పంట దిగుబడి వచ్చేంతవరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే పత్తి విత్తన రైతులు కచ్చితంగా బ్రాండెడ్ పత్తి విత్తనాలు మాత్రమే లైసెన్స్ దుకాణాలలో కొనాలని నకిలీ పత్తి విత్తనాలను కొని మోసపోరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






### నేతివారిపల్లి నుండి మహానాడుకు

## ఘనంగా బయలుదేరిన టిడిపి నాయకులు

**రైల్వే కోడూరు/చిట్వేల్ మే 29 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని చిట్వేల్ మండలం నేతివారి పల్లి పంచాయతీ నుండి టిడిపి నియోజకవర్గ బాధ్యులు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహ మరియు గరిగా నాగయ్య పర్యవేక్షణలో కడపలో జరుగుతున్న టిడిపి మహానాడు సభకు తండోపతండాలుగా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమాను లు శ్రేయోభిలాషులు తరలి వెళ్లారు.టిడిపి మహానాడు పురస్కరించుకుని వారు మాట్లాడుతూ 44 సంవత్సరాల టిడిపి ప్రస్థానంలో నేతివారి పల్లి గ్రామపంచాయతీ టిడిపి కంచుకోటగా ఉందని, ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన నాటినుండి ఈనాటి వరకు భవిష్యత్తులో కూడా టిడిపి పార్టీలో కొనసాగుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ నాయకత్వంలో ముందుకు కొనసాగుతామని తెలియజేస్తూ, నేతివారిపల్లి గ్రామపంచాయతీలో యువతను ఉత్తేజపరుస్తూ సాయి పవన్ మహానాడు కార్యక్రమానికి యువతను తరలించడంలో కీలకపాత్ర వహించడం జరిగింది అన్నారు.ఈ మహానాడు కార్యక్రమాని జయప్రదం చేయడానికి నేతివారిపల్లెలోని వాడవాడల తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మురగని వెంకటరమణ, గురు సుబ్రహ్మణ్యం, పసల సాయి పవన్, మెరుగు ఈశ్వరయ్య, పసల శ్రీను, చెంచు రాజా, బుర్రు భాస్కర్, మించల రవి, పేరు బోయిన ముని, గుండు బోయిన చిన్నయ్య, పబ్బుల సురేష్, ప్రతాప్ గౌడ్, సుగవాసి హరి మునీంద్ర యాదవ్ పాల్గొనడం జరిగింది.



## మహానాడుకు బయలుదేరిన టిడిపి శ్రేణులు

**లింగాలమే 29 సూర్య న్యూస్** స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాత్మకంగా కడప గడ్డపై చేపట్టిన రాష్ట్రస్థాయి టిడిపి మహానాడు చివరి రోజు భారీ చివరి రోజైన గురువారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల ప్రకారం లింగాల మండల టిడిపి కన్వీనర్ ఎమ్మనూరు విశ్వనాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి, ఆధ్వర్యంలో లింగాల మండలం నుండి వందలాది వాహనాల్లో వేల మంది టిడిపి శ్రేణులు తరలి వెళ్లారు. లింగాల నుండి మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి, సంజీవరెడ్డి ,పసుపు జెండా ఊపి మహానాడుకు భారీ వాహన సముదాయం తో ర్యాలీగా వెళ్లడం జరిగింది.



## పోలీసులకు 60 సీసీ కెమెరాలు విరాళం

**రాజమహేంద్రవరంమే 29సూర్య న్యూస్:** జిల్లాలో నేరాల నివారణకు తోడుగా 60 సీసీ కెమెరాలను పాస్టర్ జాన్ వెస్లీ ఫౌండేషన్ జిల్లా పోలీసు శాఖకు విరాళంగా అందించింది.




ఈ సందర్భంగా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐపీఎస్ పాస్టర్ జాన్ వెస్లీని ప్రత్యేకంగా అభినందించారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ ప్రాంతాల్లో వీటిని అమర్చనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. "సామాజిక బాధ్యతగా పోలీసులు చేసే సేవకు మేము సహాయ పడాలని భావించాం అని పాస్టర్ జాన్ వెస్లీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ వెస్లీ ప్రసంగికులు త్రీ టౌన్ సిఐ అప్పారావు ఎస్పీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### యోగా ను ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో

## ఒక భాగం చేసుకోవాలి

**:మున్సిపల్ కమిషనర్ రాముడు**

**పులివెందుల టౌన్ 29సూర్య న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశానుసారం గురువు వెంకట రామిరెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు వార్డు సచివాలయ సిబ్బంది కి మరియు పురపాలక సిబ్బందికి యోగా గురించి తెలియ చేస్తూ యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వల్ల దృఢత్వం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయని అన్నారు. అందుచేత యోగా ను ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం సిబ్బంది చేత యోగా ఆసనాలు వేయించారు.

### మునేరు బ్రిడ్జి మరమ్మత్తులు

## పూర్తయ్యేదెప్పుడు..?


**జగ్గయ్యపేట మే29 సూర్య న్యూస్ :** కొద్దినెలల క్రితం వరదలు ఉధృతంగా వచ్చి వత్సవాయి మండలం లింగాల గ్రామం వద్ద మున్నేరు బ్రిడ్జి పూర్తిగా పాడైపోయింది.ఈ బ్రిడ్జి ఆంధ్రబితెలంగాణ రాష్ట్రాలను కలిపే ముఖ్య మార్గం.నిత్యం వందలాది లారీలు,కార్లు, వేల సంఖ్యలో ఆటోలు, బైకులు ఈ వంతెన మీదుగా ప్రయాణం చేసేవి. ఈ బ్రిడ్జి మరమ్మత్తుల సందర్భంగా వాహనాలను ప్రస్తుతం పెనుగంచి ప్రోలుమీదుగా దారిమళ్లించారు. జగ్గయ్యపేట నుండి వైరా వెళ్లే వాహనాలు మక్కపేట,పెనుగంచిప్రోలు,వేములనర్వ మీదుగా వత్సవాయి దగ్గర ప్రధాన రహదారికి కలుస్తాయి.ఈ మార్గంలో పెనుగంచిప్రోలు నుండి వత్సవాయి వరకు ఇరుకు రోడ్డు గుంతలమయంగా ఉంటుంది.ఇదే రోడ్డుపై భారీ వాహనాలు కూడా ప్రయాణం చేస్తుండడంతో మిగిలిన వాహనాలకు ప్రాణ సంకేతంగా మారింది.ఈ రోడ్డుపై ఇటీవల ప్రాణ ప్రమాదాలు కూడా జరిగాయి.ఈ వైపుగా ప్రయాణం చాలా కష్టతరం, ఇబ్బందికరంగా ఉంటుంది. ఇరు రాష్ట్రాలకు అత్యవసర రహదారి అయినప్పటికీ ఈ వంతెన పనులు నత్తనడకన సాగటంపై ఈ ప్రాంత వాహనదారులు,ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు వర్షాకాలం ముందే రావడంతో ఈ బ్రిడ్జి మరమ్మత్తులు పూర్తవడం ప్రశ్నార్థకంగా మారింది.మునేరుకు వరద రాక ముందే రాకపోకలకు అనువుగా ఈ వంతెన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రజలు అధికారులను కోరుతున్నారు.



## అధికారం లేకపోయినా వెల్లు విరిసిన అభిమానం

### వైసీపీ అధికార ప్రతినిధి కొరముట్లకు ఘన స్వాగతం

**రైల్వే కోడూరు మే మే 29 సూర్య న్యూస్:** అధికారం కోల్పోయిన అభిమాన నాయకునికి అదే చెక్కుచెదరని అభిమానంతో అలుపెరగని ఆప్యాయతనల్లపురెడ్డిపల్లి గ్రామం నందు నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు , కడప పార్లమెంటు నియోజకవర్గం పరిసలకులు సీనియర్ నాయకులు కొండూరు అజయ్ రెడ్డి కి గ్రామంలోని ప్రజలు డప్పులు,వాయిద్యాలు మధ్యన బాణసంచాలు కాలుస్తూ చిరునవ్వులతో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చక్రపాణి,సానా రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివయ్య నాయడు, నాగ సుబ్బారెడ్డి,లేబాకుకు వెంకటరెడ్డి,కసిరెడ్డి వెంకట్ రెడ్డి,సిద్ధవరం రామ్ మోహన్ రెడ్డి,కేఎన్ఆర్, వాలంటీర్స్ విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు శివశంకర్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు తిప్పన నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.



### హుస్సేనమ్మకు యాడికి...

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**యాడికి మే 29 సూర్య న్యూస్ :** నంద్యాల జిల్లా లోని బెలూం గ్రామంలో నివసిస్తున్న హుస్సేనమ్మ అనే మహిళ అనారోగ్యంతో దాదాపుగా ఆరు నెలలుగా మంచానికి పరిమితం కావడం జరిగింది. మృతురాలికి ఇద్దరు కూతుళ్ల ఉండగా ఒక నెల ఒక కూతురు ఇంకొక నెల ఇంకొక కూతురు చూసుకునే లాగా ఒప్పందం చేసుకుని హుస్సేనమ్మను చూసుకునేవారు.ఈ క్రమంలో ఆమె ఆరోగ్యం విషమించి గురువారం మృతి చెందడం జరిగింది. మృతురాలికి ఇద్దరు కూతుర్లే కావడం , బంధువులు ఎవరు లేకపోవడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి బెలూం గ్రామానికి వెళ్లి హుస్సేనమ్మ అంత్యక్రియలను ఇస్లాం సాంప్రదాయ ప్రకారం పూర్తి చేయడం జరిగింది. ఆ ఊరిలో వైకుంఠ రథం అందుబాటులో లేకపోవడం,ముస్లిం సంప్రదాయం ప్రకారం డోలీ లో మృతదేహాన్ని స్మశానానికి తీసుకు వెళ్లాల్సి రావడంతో డోలి ని మసీదు నుంచి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులే మృతురాలి ఇంటి వద్దకు తీసుకొని వచ్చి అక్కడ నుంచి స్మశానానికి ఒకటిన్నర కిలోమీటర్ దూరం తమ భుజాల మీదే మోసుకొని తీసుకొని వెళ్లడం జరిగింది. అయిన వాళ్లు ఎవరు లేని వారికి ఆపద్బాంధవుల వలె వచ్చి అంత్యక్రియలు పూర్తి చేసినందుకు మృతురాలి కూతుర్లు, మనవళ్లు, అల్లుళ్ళు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ ,గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, సాకరే శంకరప్ప,పర్లపాటి మహేంద్ర (అప్పేచెర్ల/తిమ్మాపురం) కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) టి. లక్ష్మీకాంతమ్మ పాల్గొనడం జరిగింది.







సూర్య

శుక్రవారం 30 మే, 2025

# ఆరు శాసనాలు ప్రగతికి సోపానాలు

**మహానాడును విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు**


**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**



**మాచర్ల మే 29 సూర్య న్యూస్ :** కడప గడ్డపై పసుపు సైన్యం పండుగ మహానాడు వేదికపై ప్రవేశపెట్టిన ఆరు శాసనాలు కార్యకర్తల ప్రగతి సోపానాలు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఓ ప్రకటన ఆయన మాట్లాడుతూ... కడప కేంద్రంగా మూడు రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన మహానాడు ఎంతో అద్భుతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఎటువంటి లోటు లేకుండా అన్నీ ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారని హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ – 2047 కు పిలుపునివ్వగా.., ఆయన సంకల్పం సఫలీకృతం అయ్యేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కార్యకర్తల అభ్యున్నటికీ ఆరు శాసనాలను ప్రవేశపెట్టారని వివరించారు. మాచర్ల నియోజకవర్గం నుంచి కడప మహానాడుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి..,కార్యక్రమాలను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల వైకాపా నాయకులు

**యాడికి మే 29 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని వేములపాడు గ్రామంలో మైల లోకేశ్వర వెడ్స్ లీలావతి వారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను



ఆశీర్వధించిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ మరియు ఈ కార్యక్రమంలో వేములపాడు కుళ్లాయి రెడ్డి,మబ్బు సుదర్శన్ రెడ్డి, చిట్టెం రెడ్డి బాల రెడ్డి, కొమ్ము ప్రసాద్ రెడ్డి, వేములపాడు రసూల్, మైల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళకు రక్తదానం చేసిన... ముగ్గురు ఏఐవైఎఫ్ నాయకులు

**రాయదుర్గం మే 29 సూర్య న్యూస్** నియోజకవర్గం లో కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామ మహిళ రాధమ్మ కు రక్తం నాలుగు పాయింట్లు ఉండడంతో తీవ్ర అనారోగ్యానికి







గురై అనంతపురం గీత ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లడం జరిగింది అక్కడ వైద్యులు నిర్ధారించి రక్తం అవసరమని తెలియజేసిన వెంటనే వారి బంధువులు ఏఐవైఎఫ్. నాయకులను ఆశ్రయించడంతో గత నాలుగు రోజుల నుంచి అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్లో రక్తం ఇవ్వడం జరిగింది. అందులో రక్తదానం చేసిన ఏఐవైఎఫ్ నాయకులు మాధవ్ దినాకర్ విరు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణాన్ని మరలా ఇవ్వడమే అలాంటి రక్తాన్ని యువత చెడు వ్యసనాల బాట పట్టి యువత సమాజంలో నలుగురికి తోడ్పడే విషయంలో వెనుకడుగు వేస్తున్నారు అలాంటి సందర్భంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా సేవలు చేస్తున్నాయి అందులో భాగంగానే ఇప్పటివరకు చాలా సందర్భాల్లో అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు రక్తం అవసరమైన పలు హాస్పిటల్స్ కు ఇతర జిల్లాలకు వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.ప్రజా ఆరోగ్య రక్షణగా యువత బాధ్యత వహించాలి రక్తదానం చేయడం కోసం ఎప్పుడు ఏ సమయంలో అవసరమైన ముందడుగు వేయాలని ఇరువురికి ఎప్పుడు ఏదో ఒక సందర్భంలో మంచి చేసే లాగా యువత మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాం వారు తెలియజేశారు.

# మహానాడుకు కల్లూరు నుండి భారీగా తరలిన టిడిపి నాయకులు

**గార్లదిన్నె మే 29 సూర్య న్యూస్ :** కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె








మండలం ఆర్ యస్ కల్లూరు పంచాయతీ నుండి భారీగా తరలి వెళ్ళారు. మహానాడుకు సామల మధు, సామల రామాంజి, పెద్దపోతుల రమణ, ఉదయ్ కుమార్, ఆంజనేయులు, రమేష్ ,టోపీవల్లి,పెద్దన్న,దూదువలి, శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాసులు శెట్టి,అనిల్ ,శివ మహేష్, మురలి,రాముడు, హను మంతు, వెంకటరాముడు, నారాయణ, నాగరాజు, నేసే అంజి, సురేష్ ,దుర్గ మరియు టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో బస్సులలో మహానాడుకు వెళ్ళడం జరిగింది. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనంతపురం ఏంపీ అంబికా లక్ష్మినారాయణ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడులో పాల్గొనడం సంతోషకరమని తెలియజేశారు.

## పులివెందుల నుంచి కడప మహానాడుకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు

**పులివెందుల టౌన్ మే 29 సూర్య న్యూస్:** పులివెందుల నుంచి గురువారం తెలుగు తమ్ముళ్లు కోలాహలంగా, అట్టహాసంగా కడప శివారు చెర్లోపల్లిలో కొనసాగుతున్న తెదేపా



మహా పండగ మహానాడుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, పార్టీ నాయకులు బయలుదేరారు. పులివెందుల నుంచి దాదాపు 20,000మంది పైచిలుకు తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, పులివెందుల టీడీపి ఇన్చార్జ్ బీటెక్ రవి అభిమానులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మహానాడుకు పోవుచున్న కార్యకర్తలకు అభిమానులకు మెడికల్ కాలేజీ సమీపంలో పెద్ద ఎత్తున భోజన సౌకర్యాలు పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి ఏర్పాటు చేసినట్లు పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# జగన్నాథ గట్టు పై ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మే 29సూర్య న్యూస్:** జగన్నాథ గట్టు పై ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్







పి.రంజిత్ బాషా పరిశీలించారు. గురువారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు వద్ద వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను,అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగన్నాథ గట్టు వద్ద టిడ్ కో గృహాలకు,క్లస్టర్ యూనివర్సిటీ కి, ఐఐటీడిఎమ్ కు, ఇతర సంస్థల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. మ్యాపుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.వివిధ సంస్థల ఏర్పాటుకు కేటా యించిన భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్లు ను ఆదేశించారు. సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్సిటీ కి సంబంధించి నిర్మాణ పనులకు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధుల విడుదల కు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా,మరొక సారి డిఓ లెటర్ సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సిల్వర్ జూబ్లీ క్లస్టర్ ఈఈ ను ఆదేశించారు.అనంతరం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం,దర్గా లను కలెక్టర్ దర్శించుకొన్నారు. ఇలాంటి టూరిస్ట్ ప్రదేశాలను ప్రజలకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఈఈ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడంలోనే... సంతృప్తి,సంతోషం ఉంటుంది

**శ్రీ సత్య సాయి సేవా సమితి -2 నిర్వాహకులు**

**ధర్మవరం మే 29 సూర్య న్యూస్:** ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి, సంతోషం లభిస్తుందని శ్రీ సత్య సాయి సేవ సమితి –2 నిర్వాహకులు తెలిపారు.ఈ



సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మంది ఆసుపత్రి సిబ్బంది చేత పాలు, బ్రెడ్డు, బిస్కెట్లను పంపిణీ చేశారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి–2, సుబ్బదాసు భజన మందిరం పిఆర్టి సర్కిల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా పెనుకొండ వీఆర్వో బాలయ్య సహకరించడం జరిగిందని తెలిపారు. తదుపరివారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అప్పుడే చక్కటి మనశ్శాంతి సుఖవంతమైన జీవితం లభిస్తుందని తెలిపారు. పుట్టపర్తి సాయిబాబా దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం మాకెంతో గర్వంగా ఉందని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వై.మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి–2 వారు చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకం అవుతాయని తెలిపారు. తదుపరి ఆసుపత్రి సిబ్బంది తరపున వారికి కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# ర్యాలీ కేశవ స్వామి ఆలయం వద్ద యోగా దినోత్సవం

**ఆత్రేయపురం మే 29 సూర్య న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవం, ర్యాలీ దేవస్థానం నందు నిర్వహించారు.యోగాంధ్ర కార్యక్రమంలోభాగంగా గురువారం ర్యాలి శ్రీ



జగన్మోహిని కేశవ గోపాల స్వామి ఆలయం నందు దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా రాజవరం ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం యోగా శిక్షకులు పెనుమత్స వెంకటరాజు ఆలయ సిబ్బందికి వచ్చిన భక్తులకి యోగ ప్రయోజనాల కోసం అవగాహన కల్పించారు. ఉదయం 7:30గంటలకు కార్యక్రమం జరిగింది. అలాగే31తారీకు నుండి ది 04.06.2025 రోజులలో ఉదయం 7:30గంటలకు యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.అలాగే ఆసక్తి ఉన్నవారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్య విషయాలపై యోగ ప్రయోజనాల గురించి తెలుసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో భాగవతు వెంకటరమణ మూర్తి, సూపర్ హిట్ శీను, దత్తు, తదితర ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# మంచి క్రమశిక్షణతో కూడిన విద్య, భవిష్యత్తులో మంచి గుర్తింపును తెస్తుంది

**యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపం డెవలప్మెంట్ సొసైటీ**

**ధర్మవరం మే 29 సూర్య న్యూస్ :** పట్టణంలోని కురువ కళ్యాణమండపంలో క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తులో మంచి గుర్తింపును తెస్తుంది అని యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపం డెవలప్మెంట్ సొసైటీ కమిటీ అధ్యక్షులు మాలగుండ్ల మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి కప్పల బలరాముడు, కోశాధికారి బండి ఉజ్జినప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణం లోని ఎర్రగుంట లో గల యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపంలో పదవ తరగతి, ఇంటర్ ఆపై ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు పురస్కార నగదు, అవార్డుల దినోత్సవ కార్యక్రమాన్ని





ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుబ లస్తులకు చదువులో మంచి ప్రతిభను కనపరచడం పట్ల వారు తొలుత విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పదవ తరగతిలో మొత్తం 38 మందికి, ఇంటర్మీడియట్ లో 18 మందికి, జె ఈ ఈ మెయిన్స్ లో గిరక కావ్య కు పురస్కార అవార్డులను ఇవ్వడం జరిగిందన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అధికమార్కుల సాధించిన విద్యార్థులకు ప్రథమ నగదు బహుమతి రూ.3000,ద్వితీయ 2500, తృతీయ 2000 రూపాయలు ప్రకారం నగదు పురస్కారంతోపాటు మెమొంటోలు కూడా పంపిణీ చేశారు. ఈ నగదు పురస్కారానికి దరఖాస్తులు చేసుకున్న మిగిలిన వారందరికీ కూడా 1000 రూపాయలు చొప్పున నగదు పురస్కారాన్ని అందజేశామని తెలిపారు. తదుపరి పదోన్నతి పొందిన నాన్ టీచింగ్ ఉద్యోగ ఉపాధ్యక్షులు దాసరి నాగముని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి శాఖ డైరెక్టర్ కమతం కాటమయ్య, గౌరవ ఉపాధ్యక్షులు మాలకొండ రవీంద్ర, ఉపాధ్యక్షులు కోటి వెంకటేశులు, కోశాధికారి పాముల విజయభాస్కర్, గిరక నారాయణస్వామి, గవ్వల బాబు, గవ్వల నారాయణస్వామి తోపాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# మహానాడుకు నార్పల నుండి... భారీగా తరలిన టిడిపి నాయకులు

**నార్పల మే 29 సూర్య న్యూస్ :** కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు నార్పల మండల కేంద్రం నుంచి పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు పాల్గొనడం






జరిగిందని టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు,ఆకుల విజయ్ కుమార్ బాబు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ కార్యాలయం దగ్గర నుండి బాణసంచా పేలుస్తూ ఎంతో ఉత్సాహంగా జై తెలుగుదేశం నినాదాలతో సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బస్సులలో మహానాడుకు వెళ్ళడం జరిగింది.శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,అనంతపురం ఏంపీ అంబికా లక్ష్మినారాయణ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడులో పాల్గొనడం సంతోషకరమని తెలియజేశారు.

# అధికంగా వాడితే అనర్థమే

**పరిమితికి మించి ఎరువులు వాడితే ముప్పు...పంటల దిగుబడిపై ప్రభావం**

**మహానంది మే 29 సూర్య న్యూస్** రసాయన ఎరువులు అధికంగా వాడితే అనర్థమేనని నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సూచిస్తున్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామ రామాలయం నందు వికసిత కృషి సంకల్ప అభినయ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రసాయన ఎరువులు అధికంగా వాడితే దిగుబడి తగ్గి పెట్టుబడులు పెరుగుతాయని చెబుతున్నారు. సాధారణంగా నేల స్వభావం, భూస్వారాన్ని బట్టి ఎరువులు వాడాలి. కానీ రైతులు ఒకే రకమైన ఎరువులు వినియోగిస్తున్నారు. అధిక మోతాదులో భాస్వరం వాడడం వల్ల దిగుబడులపై క్రమంగా తీవ్ర ప్రభావం చూపుతుంది. తొలి రెండేళ్ల పాటు దిగుబడులు బాగా వచ్చినా ఆ తర్వాత ఎరువులు వాడినా దిగుబడులు రానంతగా నేల దెబ్బతింటుంది. భాస్వరం భూమి లోపలి పొరల్లో నిల్వ ఉండి నేల గట్టిగా



మారి పంటలకు నష్టం కలిగిస్తుంది. ప్రతి మొక్కకు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులతో పాటు సూక్ష్మ పోషకాలు కూడా అవసరం. రైతులు అవగాహన లోపంతో కొన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల్లో ఉందని పోషకాలను అదనంగా చేర్చి వాడాల్సిన విషయం తెలియదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, బుక్కాపురం గ్రామ సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి, మురళి కృష్ణ, జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య, పీ డి ఆత్మ రత్నకుమార్, ఏ డి ఏ, నంద్యాల రాజశేఖర్, మహానంది తాసిల్దార్ రమాదేవి, జెడ్ పీ టి సి మహేశ్వర్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రిటైర్డ్ ఆర్మీ జవాన్

# ఎం.విజయ్ కుమార్ యాదవ్

**గుంతకల్లు మే 29 సూర్య న్యూస్ :** పట్టణనికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఎం.విజయ్ కుమార్ యాదవ్ అరుదైన ఓ నెగెటివ్ బ్లడ్ స్వచ్ఛందంగా రక్తదానం చేశాడు. జవాన్ ఈ రోజుటితో 16 వ సారి రక్తదానం చేశాడు.మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున రిటైర్డ్ ఆర్మీ విజయ్ కుమార్ కి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు బాగుండాలని మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరుపున ధన్యవాదాలు తెలియజేసి అలాగే లైఫ్ లైన్ హాస్పిటల్ నందు అనిత అనే పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా మోదీనాబాద్ కు చెందిన వీరేష్ ని సంప్రదించగా గోపి అనే వ్యక్తికి కి సమాచారం ఇవ్వగా ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి వెంటనే గోపి బ్లడ్ బ్యాంక్ కు వచ్చి గోపి రక్తదానం చేశాడు.సకాలంలో స్పందించిన వీరేష్ కి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ రోజుతో 8వ సారీ గోపి రక్తదానం చేశాడు.




### మహానాడు బహిరంగ సభలో

# బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు

**పులివెందుల మే 29సూర్య న్యూస్ :** వచ్చే మహానాడుకు వైసీపీ భూస్థాపితం అవుతుందని మహానాడు బహిరంగ సభలో బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాయలసీమ గడ్డ టీడీపీ అడ్డా అని నిరూపితమైందన్నారు. కడపజిల్లా ఉక్కు నిర్మాణం చేపడతామని తెలిపారు. గత ఐదేళ్లు రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులను జగన్ గాలికి వదిలేశాడు రాయల సీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. ఆనాడు నందమూరి తారకరామారావు తెలుగు గంగ ద్వారా తమిళనాడుకు నీళ్లు ఇచ్చి తమిళ ప్రజల దాహార్తిని తీర్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పోటీ చేయడు గాలి జనార్ధన్ రెడ్డి లాగా ఈయన కూడా డిస్ ఖ్వాలిఫై అవుతాడు. లిక్కర్ కేసులో జగన్ వివేక హత్య కేసులో అవినాష్ జైలుకు వెళ్ళడం ఖాయమని అన్నారు. వైయస్సార్ జగన్ ఇద్దరు సీఎంలుగా పని చేసిన కూడా పులివెందులకు ఏమి చేయలేదు. జలజీవన్ ను పూర్తి చేసి పులివెందుల ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందని అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను వాడుకొని వారిని జైలుకు పంపించడం వైస్ ఫ్యామిలీతోనే సాధ్యం అయ్యిందని పేర్కొన్నారు. జగన్ ని నమ్ముకుంటే జైలే గతి అని అధికారులకు అర్థం అయ్యిందని పులివెందుల నియోజకవర్గ మహానాడులో తీర్మానాలను సీఎం చంద్రబాబు ఆమోదించారని అన్నారు. పులివెందులను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.




### మునికొడవలి ఇసుక ర్యాంప్ రోడ్డు

# సొంత నిధులతో ఏర్పాటు

**800 మీటర్ల గ్రావెల్ రోడ్డుఆరు గ్రామాల రైతులకు లబ్ధి**

**ఎమ్మెల్యే బలరామకృష్ణకు కృతజ్ఞతలు**

**తూర్పుగోదావరి/ సీతానగరం మే 29సూర్య న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలోని సీతానగరం మండలానికి చెందిన మునికొడవలి ఇసుక ర్యాంపు దారికి గ్రావెల్ రోడ్డు








పనులు చేపట్టారు. గత డిసెంబర్ నెలలో ఆరు గ్రామాల రైతులకు జీవనోపాధి మార్గంగా ఉన్న ఈ రహదారి అభివృద్ధితో ప్రజల ఆవశ్యకత తీరింది. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నెల్లి జ్యోతికాంత్, కలిదిండి శివరాజు సమన్వయంతో సుమారు 800 మీటర్ల మేర గ్రావెల్ రోడ్డు వేయడం జరిగింది.దీంతో గోదావరిలో సాగునీటి వనరులను అందుకోవడంలో రైతులకు సౌలభ్యం కలుగనుంది.ఇన్నాళ్లుగా సరైన రోడ్డు లేక గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాం దారిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు ఈ అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలైన మునికొడవలి, రాజంపేట, వెదుళ్ళపల్లి, కాటవరం, జాలిముడి, రైతు అవసరాలకు ఈ పొడగంటి రోడ్డు వేయడం రైతులకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా అవసరాలకు ప్రతిస్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా అభినందనలు తెలిపారు.

### బొబ్బర్లంక నుండి వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తులకు

# రావులపాలెం వైపు దారి మళ్లింపు

**ఆత్రేయపురం మే 29 సూర్య న్యూస్:** వాడపల్లి ఆలయానికి వెళ్ళే వెంకన్న భక్తులకు రోడ్డు మార్గం మళ్లించినట్లు అధికారులు తెలిపారు. మండలం లోల్ల గ్రామం సమీపంలో సైఫాన్ నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్య ఆర్ అండ్ బి రోడ్డును తొలగించి పైప్లైన్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రోడ్డును క్లోజ్ చేయడం వల్ల భక్తులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాడపల్లి వెంకన్న భక్తులు శనివారం బొబ్బర్లంక మీదుగా ట్రాఫిక్ ను ధవలేశ్వరం వేమగిరి మీదుగా రావులపాలెం వైపు మళ్లించడ జరిగింది. అయితే కొవ్వూరు, నిడదవోలు, రాజమహేంద్రవరం నుండి వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తులు ట్రాఫిక్ మళ్లింపు నేపథ్యంలో ధవలేశ్వరం వేమగిరి వయా రావులపాలెం మీదుగా రావాలని ఆత్రేయపురం ఎస్ఐ రాము తెలిపారు.





# పెట్రోల్ బంక్ లే టార్గెట్

**స్వైపింగ్ మిషన్ లో వాయిడ్ సేల్ ఆప్షన్ ద్వారా డబ్బులు రిటర్న్**

**ఘరానా మోసాలకు పాల్పడుతూ డబ్బులు దోచుకుంటున్న నిండితుని అరెస్టు**

**నిందితుడి నుండి 2,00,000/ నగదు,గ్లామర్ మోటారసైకిల్, ఆరు ఎటిఎం లు,సాంసంగ్ మొబైల్ ఫోన్ స్వాధీనం**

**మిర్యాలగూడ మే 29 సూర్య న్యూస్:** మిర్యాలగూడ డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్ రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఘరానా మోసాలకు పాల్పడుతూ డబ్బులు దోచుకుంటున్న నిండితుని అరెస్టు చేశారు.డి.ఎస్.పి మాట్లాడుతూ 11.05.2025 ఉదయం 11:48 గంటల సమయంలో అనాల శివ%ం/శీ% ఆఫ్ లక్ష్మయ్య,వయస్సు 29 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి, వ్యవసాయం, నివాసం 1-181, రావిపాడు గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గల వ్యక్తి పైలాన్ కాలనీ,నాగార్జున సాగర్ లోని హైవే పక్కన గల భారత్ పెట్రోల్ బంక్ లోకి వెళ్ళి అక్కడ పనిచేసే పంప్ బాయ్ తో తన బావకి ఆరోగ్యం బాగాలేదని డబ్బులు అత్యవసరం అని చెప్పి కర్ణాటక బ్యాంకు ఎటిఎం డెబిట్ కార్డ్ ఇచ్చి మొదటి సారి స్వైప్ చేసి రూ.35,350/- లు తీసుకుని వెంటనే రెండవసారి స్వైప్ చేసి రూ. 30,250/- లు తీసుకుని, పంప్ బాయ్ లంచ్ కి వెళ్ళే సమయంలో బిజీ గా ఉన్నది చూసి స్వైపింగ్ పి ఓ ఎస్ మిషన్ ను తీసుకొని మోసపూరితంగా తన డబ్బులను తిరిగి రిటర్న్ పంపించుకుని పారిపోయినాడు. ఈ విషయంలో తేదీ 16.05.2025 రోజు ఫిర్యాది దారుడు బ్యాంకు కు వెళ్ళి చెక్ చేసుకోగా డెబిట్ కార్డ్ ద్వారా స్వైప్ చేసిన డబ్బులు తిరిగి అతనికే రిటర్న్ వెళ్ళినట్లుగా తెలిసిందని ఫిర్యాది బొమ్మిరెడ్డి బ్రహ్మరెడ్డి పిర్యాదుపై విజయపురి టౌన్ పోలీసు స్టేషన్ లో ఇట్టి కేసును ఫిర్యాదు చేశాడు.నల్గొండ ఎస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డీఎస్పి కె.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, నాగార్జునసాగర్ సి ఐ, బి .శ్రీను నాయక్ ఆద్వర్యంలో విజయపురి టౌన్ఎస్ ఐ,వారి సిబ్బంది నేర






పరిశోధనలో 29.05.2025 రోజు ఉదయం విజయపురి టౌన్ ఎస్ ఐ తన సిబ్బందితో కలిసి నాగార్జునసాగర్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సదరు నేరస్థుడు అనాల శివ బైక్ పై వస్తూ పోలీసులను చూసి వెనక్కి తిరిగి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుబడి చేసి విచారించగా నేరస్థుడు పైనేరంతో పాటు మరికొన్ని నేరాలు ఒప్పుకున్నాడు.కార్డ్ స్వైప్ చేసి అమౌంట్ తీసుకుంటాడు. తర్వాత పంప్ బాయ్ కస్టమర్ స్లిప్ ఇచ్చి మర్చంట్ స్లిప్ తీసుకుంటాడు.పంప్ బోయ్ బిజీగా ఉన్నది చూసి, స్వైప్ మెషిన్ పి ఓ ఎస్ ని తీస్కోని అందులో "వాయిడ్ సేల్ " ఆప్షన్ లోకి వెళ్ళగానే స్వైప్ చేసిన అమౌంట్ అడుగుతుంది అలా అడగగనే అందులో స్వైప్ చేసిన అమౌంట్ ని ఎంటర్ చేసి ఆతర్వాత ఇన్వాయిస్ నెంబర్ లేదా ట్రాన్సాక్షన్ ఐడి ని ఎంటర్ చేసి వాయిడ్ సేల్ ని సక్సెస్ చేసి అమౌంట్ రిటర్న్ కొట్టుకుంటాడు. అమౌంట్ అనేది ఐదు దినాలలో లేదా మిషన్ ను బట్టి వెంటనే నేరస్థుడి అకౌంట్ లో క్రెడిట్ అవుతుంది.పై నేరంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాపట్ల, గుంటూరు, విజయవాడ, పెడన, గుడివాడ, నాగులపాడు, ఒంగోలు, వినుకొండ, ఎడ్లపాడు, చౌడవరం, పురిచేడు, దర్శి, పిడుగురాళ్ల, తెనాలి, కందుకూరు, పొదిలి మరియు గిద్దలూరు ఏరియాలలో కూడా ఇదే తరహా నేరాలు చేయడం జరిగింది.సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది.నిందితుడి నుండి 2,00,000/ నగదు,గ్లామర్ మోటారసైకిల్, ఆరు ఎటిఎం లు,సాంసంగ్ మొబైల్ ఫోన్ ను స్వాధీన పరచుకున్నట్లు డిఎస్పి రాజశేఖర్ రాజు పేర్కొన్నారు.ఇట్టి నేర విచారణలో పాల్గొన్న సి.ఐ,నాగార్జునసాగర్ బి.శ్రీను నాయక్,విజయపురి టౌన్ ఎస్ ఐ,ఎస్.సంపత్,వారి సిబ్బంది రామకోటి, జావేద్,సురేష్, సతీష్, వెంకన్న, సతీష్, విజయ్ లను ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించడం జరిగింది.

# శింగనమలకు విద్యుత్ శాఖ ఏఈ కావలెను

**శింగనమల మే 29 సూర్య న్యూస్ :** మండలం నకు విద్యుత్ శాఖ రెగ్యులర్ ఏఈ కావలెనని శింగనమల మండల ప్రజలు మరీ ముఖ్యంగా రైతన్నలు కోరుతున్నారు. గత సంవత్సరం నుంచి కూడా విద్యుత్ శాఖకు రెగ్యులర్ ఏఈ లేక పోవడంతో మండల రైతన్నలు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం గతంలో విద్యుత్ శాఖకు ఇంఛార్జ్ ఏఈని నియమించిన ఆ అధికారిపై తీవ్ర అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేయడం జరిగింది.దీంతో కథ మళ్లీ మొదటకు వచ్చినట్లయింది. అయితే ఇక్కడ పూర్తిస్థాయిలో విద్యుత్ శాఖ ఏఈ లేకపోవడంతో శింగనమల మండలంలో ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు కరెంటు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతోందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏదైనా విద్యుత్ సమస్య ఏర్పడితే మండల ప్రజలు,రైతన్నలు ఏవరిని అడగాలో కూడా అర్థంకానీ పరిస్థితి ఏర్పడుతోంది.ఇప్పటికైనా విద్యుత్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి రెగ్యులర్ విద్యుత్ శాఖ ఏఈని నియమించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




# యథేచ్ఛగా చెట్ల నరికివేత

**నంద్యాల మే 29 సూర్య న్యూస్** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక అటవి వన విభాగంగా 20సం ల క్రితంనాటిన మొక్కలు ఇప్పుడు ఏపుగా పెరిగి చెట్లుగా మారాయి.చెట్ల, చెట్లకొమ్మల నరికివేతకు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో పలు చోట్ల చెట్ల కొమ్మలకు బదులుగా చెట్లను సగం వరకు నరికివేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మహానంది మండలం తమ్మడపల్లి దగ్గర రోడ్డుకు ఒకవైపు ఉన్న చెట్లను నరికి వేశారు. ఇన్ని రోజులు ఎంతో ఆహ్లాదాన్నిచ్చిన పచ్చని చెట్లు లేక ప్రస్తుత ఈ రోడ్డు బోసిపోయి కనిపిస్తోంది.చెట్లను నరికే పనిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంతో యంత్రాలతో ఇష్టానుసారంగా నరికివేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనిలో పనిగా వారు వంట చెరకు కోసమే చెట్లను సగంవరకు నరికేస్తున్నారని పర్యవరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు స్పందించి చెట్లు నాటే సమయంలో బలంగా ఉండే చెట్లను నాటడంతోపాటు చెట్లను పరిరక్షించాలని చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.





### స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో యోగాపై

# వ్యాస రచన పోటీ

**యాడికి మే 29 సూర్య న్యూస్ :** మండలంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో యోగాపై గురువారం వ్యాస రచన పోటీ నిర్వహించారు.ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత పొందవచ్చునని ఎంపీడీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. యోగాంధ్ర లో భాగంగా గురువారం యాడికి లోని స్టార్ పారడైజ్ హైస్కూల్ లో యోగ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత పొందవచ్చును అని తెలిపారు. విద్యార్థులు యోగా సాధనకు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయవచ్చునని తెలిపారు. వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ హాజీవలీ, మహిళా సంరక్షణ కార్యదర్శి కృష్ణాంజలి, స్టార్ పారడైజ్ హై స్కూల్ మేనేజ్మెంట్ నాగేంద్ర, ఉపాధ్యాయులు కుమారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






### మూడవరోజు మహానాడులో కర్నూలు

# టిడిపి నాయకులు

**సి.బెళగల్ మే 29 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిపే మహానాడు కార్యక్రమమునకు కర్నూలు జిల్లా నుండి వివిధ నాయకులు హాజరయ్యారు. అందులో భాగంగా కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమం చివరి రోజు కావడంతో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు కర్నూలు మండల కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు. సి.బెళగల్ మండల మండల కన్వీనర్. మాజీ జెడ్పిటిసి సభ్యులు చంద్రశేఖర్. గోరంట్ల సర్పంచ్ బాలకృష్ణ. ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు బోయ కృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు చందు. టిడిపి యువ నాయకులు కొంతలపాడు గిరి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# యర్నగూడెంలో భారీగా గంజాయి పట్టివేత

**730 కేజీల గంజాయి స్వాధీనం - ఒకరికి అరెస్ట్... ఓడిశాలోని మల్కాన్‌గిరి ప్రాంతం నుంచి గంజాయి తరలింపు**

**హైదరాబాద్‌కు తీసుకెళ్లేందుకు యత్నిస్తున్న గంజాయి మూలం గుట్టు రట్టు చేసేందుకు లోతైన దర్యాప్తు**

**తూర్పుగోదావరి/ దేవరపల్లి మే 29 సూర్య న్యూస్:** జిల్లాలోని దేవరపల్లి మండలం యర్నగూడెం శివారులో పోలీసు దాడిలో భారీగా గంజాయి పట్టుబడింది. అక్రమంగా రవాణా చేస్తున్న 730 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.22 లక్షలుగా అంచనా. ఓడిశాలోని మల్కాన్‌గిరి ప్రాంతం నుంచి తరలించిన గంజాయి, హైదరాబాద్‌కు తీసుకెళ్లేందుకు యత్నిస్తున్న కర్రే శ్రీశైలం అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.నేరం జరిగిన తర్ది,తీరు మే 24న మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్ వెళ్లే దారిలో దేవరపల్లి వద్ద శ్రీశైలం లారీ (%ూ 16 ు౩% 5319)ను నడుపుతూ, డైమండ్ జంక్షన్ వద్ద ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఘటనలో దంపతులు అక్కడికక్కడే మృతి చెందగా, ప్రమాదం అనంతరం పోలీసుల కంట పడకూడదనే ఉద్దేశంతో నిందితుడు తన లారీని యర్నగూడెం గ్రామ శివారులో కారుమంచి వెంకటేశ్వరరావు పొలం వద్ద ఇటుకబట్టిలో దాచాడు. మే 28న మధ్యాహ్నం 12.10 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు దేవరపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. నాగేశ్వర నాయక్ నేతృత్వంలోని బృందం దాడి చేసి లారీని పట్టుకున్నారు.నిందితుడు కర్రే శ్రీశైలం (49), చర్లపల్లి - హైదరాబాద్‌కు చెందినవాడు. ఇతడు గతంలో 2023లో గంజాయి రవాణా కేసులో చౌటుప్పల్ పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యం ఉంది. అప్పటి నుంచి బెయిల్‌పై బయట ఉన్నాడు. ప్రస్తుతం ఈ కేసులో కోర్టుకు హాజరు పరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. హైదరాబాద్‌కు చెందిన నర్సిరెడ్డి, యాదయ్య అనే ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్ట్‌కు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో18 గంజాయి మూటలు (730 కేజీలు), AP 16 TX 5319 నంబరు గల లారీ, జియో భారత్ సెల్‌ఫోన్, రూ.1,000 నగదు ఉన్నాయి.ఈ కేసులో చురుకైన పాత్ర పోషించిన దేవరపల్లి ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ వి. చక్రవర్తి, వి. చంద్రశేఖర్, ఆర్‌వీ. రమణ, షేక్ సలీం, పి. రామారావు తదితరుల సేవలను జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐపీఎస్ ప్రత్యేకంగా ప్రశంసించారు.



సూర్య

శుక్రవారం 30 మే, 2025

# శిథిలావస్థలో సూర్యారావుపేట కాలువ వంతెన

### ఓఎన్జిసి కార్యకలాపాలలే కారణం.. ప్రయాణికులు ప్రమాదపుటంచున ప్రయాణం

### భయభ్రాంతులలో గ్రామ ప్రజలు..పట్టించుకోని ఆ శాఖ అధికారులు

**కోనసీమ /ఆలమూరు మే 29 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలంలోని









చింతలూరు నుండి సూర్యారావుపేట వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో ఉన్న ప్రధాన కాలువ పై నిర్మించి ఉన్న వంతెన ఇటీవల ఓఎన్జిసి కార్యకలాపాలతో శిధిలావస్థకు చేరుకుంది. సుమారు 1000 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామానికి ఇదే ప్రధాన రహదారి ఉంది. ఈ మార్గం ద్వారానే నిత్యం గ్రామస్తులంతా ప్రయాణిస్తూ వారి వారి పనులు ముగించుకొంటూ ఉంటారు. ఈ క్రమంలో ఓఎన్జిసి కార్యకలాపాలకు శిథిలావస్థకు చేరిన ఆ వంతెన మీదుగా ప్రయాణం సాగించాలంటే వారంతా బయందోళనకు గురవుతున్నారు. దీనిపై ఆ గ్రామస్తులు ఓఎన్జిసి కి పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా పాలకులు స్పందించి ఆ వంతెనను వెంటనే పునర్నిర్మించాలని గ్రామస్తులు ముక్తకంఠంగా కోరుచున్నారు. నిత్యం ఏదో ఒక సమయంలో ఓఎన్జిసికి చెందిన భారీ వాహనాలు తమ రిగ్గు వద్దకు వెళ్లి రావడం జరుగుతూనే ఉండడంతో వంతెన ఎప్పుడు కూలిపోతుం దోనన్న భయాందోళనకు గ్రామస్తులు గురవుతున్నారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వంతెనను వేగవంతంగా నిర్మించి అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**భారీ వాహనాలు నిత్యం రాకపోకలు:-** కాల జయరాజు, సూర్యారావుపేట ఆలమూరు మండలం ఓఎన్జిసి భారీ వాహనాలు నిత్యం ఈ వంతెనపై ప్రయాణిస్తాయి. దీనితో వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఇది అత్యంత ఆవశ్యకతతో కూడిన గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిలో వంతెనగా ఉంది. దీనిపై ఓఎన్జిసి అధికారులకు వినతులు గ్రామస్తులు అందజేయడం జరిగిన సంస్థ స్పందించలేదు. ఇకనైనా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మా గ్రామానికి వెళ్లే రహదారిని, వంతెనను నూతనంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.

**వంతెన ఏ సమయంలోనైనా కూలిపోవచ్చు:-** కాలా ప్రసాద్, సూర్యారావుపేట, ఆలమూరు మండలం-భారీ వాహనాల రాకపోకలు ఆగలేనందున ఏ సమయంలోనైనా ఆ వంతెన కూలిపోవచ్చు.నిత్యం గ్రామస్తులకు ఇదే ప్రధాన రహదారి కావడంతో వంతెన వద్దకు చేరుకునేసరికి భయాందోళన చెందుతున్నాం.ఇదంతా ఓఎన్జిసి కార్యకలాపాలతోనే వంతెన శిథిలావస్థకు చేరింది. కనుక ఆ సంస్థ స్పందించి వంతెనతో పాటు ప్రధాన రహదారిని పునర్నిర్మించి తమ సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు.లేని పక్షమున ఓఎన్జిసి రిగ్గు ఎదుట గ్రామస్తులంతా బయటాయించి నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం

# రూ.62.17 లక్షలు

### ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి

**మహానంది మే 29 సూర్య న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.62,17,845 లక్షల





ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 61 రోజుల పాటు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించామన్నారు. ఆలయాల ద్వారా రూ.61,59,832 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.26,683 గో సంరక్షణ ద్వారా రూ.31,330 వేలు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. అలాగే విదేశీ కరెన్సీ అరబ్ దినార్-1,10 డాలర్-1,1 డాలర్-3 వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంటేశ్వర్ రాజు, ఇన్స్పెక్టర్లు, వెలుగోడు గ్రూప్ దేవాలయాల ఈఓ జనార్ధన్, అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి,భ్రమరాంబిక సేవా సమితి, శ్రీరామ సేవ ట్రస్ట్ సేవకులు భక్తులు పాల్గొన్నారు.

## ఎవ్వరూ అధైర్యపడవద్దు..

# మేమంతా అండగా ఉంటాము

### నాన్న పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

### ఈరోజు మాది కాకపోవచ్చు, రేపటి రోజు భగవంతుడు న్యాయం చేస్తాడు

### కార్యకర్తలెవ్వరూ అధైర్యపడవద్దు, నాన్నలాగా, మేమంతా అండగా ఉంటాం


**నెల్లూరు మే 29 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత విలేకరుల సమావే శంలో నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రజల్లో అభిమానాన్ని సంపాదించుకున్నారు అని నిరం తరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు అండగా నిలవాలని తాపత్రయపడిన వ్యక్తి కాకాని గోవర్ధన్ రెడ్డి అని తెలిపారు .కరోనా లాంటి ప్రాణాప్రాయ స్థితిలో కూడా, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తనను నమ్ముకున్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న ప్రజల మనిషి. మా నాన్న కిందిస్థాయి నుండి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి కార్యకర్తల కష్టాలు తెలిసిన నాయకుడు..ప్రజల కష్టాలు ముందుగా తెలుసుకొని తీర్చిన వ్యక్తి గోవర్ధన్ రెడ్డి . ఏ పదవి చేపట్టినా, ఆ పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యుల కంటే ప్రజలకే ప్రాధాన్యతనిచ్చిన మహోన్నత వ్యక్తి కాకాణి గోవర్ధన్ రెడ్డి.జిల్లా పరిషత్ చైర్మన్ గా, శాసనసభ్యునిగా, మంత్రిగా ఏ పదవి చేపట్టినా ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతోనే పని చేశారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు తీర్చేందుకు పోరాడిన వ్యక్తి..గోవర్ధన్ రెడ్డి రాజకీయాల్లో ప్రత్యర్థులుగా భావించాలి తప్ప, ఎవర్నీ శత్రువుగా భావించకూడదని మాకు ఉన్నత విలువలు నేర్పిన వ్యక్తి మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మా తాత కాకాణి రమణారెడ్డి పెంపకంలో పెరిగిన మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎన్నటికీ తప్పు చేయరు.వై.యస్.జగన్మోహన్ రెడ్డి నాన్న తప్పు చేయలేదని ధృడంగా నమ్ముతున్నారు.ఇటువంటి కష్టకాలంలో మా గురించి, నాన్న గురించి ఆరా తీస్తూ, నేనున్నానంటూ, జగన్మోహన్ రెడ్డి భరోసా ఇవ్వడం మా అదృష్టం..నాన్నను ఇబ్బందులకు గురిచేయాలని అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి భయపెట్టాలని చూడటం అన్యాయం. నాన్న పై కేసులు పెట్టి భయపెట్టాలని చూసినా లెక్కచేయకుండా,ప్రజా గళాన్ని తన గళంగా వినిపించారు.న్యాయస్థానాలపై నమ్మకం ఉంది.. ఖచ్చితంగా నాన్న గారు జైళ్లు నుండి కడిగిన ముత్యంలా తిరిగి వచ్చి, మరింత ఉత్సాహంతో ప్రజల కోసం తన గళం విప్పుతారు.అక్రమ అరెస్టు కాకుండా ఉండేందుకే న్యాయస్థానాలను నాన్న ఆశ్రయించారు.బెయిల్ పిటిషన్ కొట్టి వేయలేదు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణ కొనసాగుతుంది.సోషల్ మీడియాలో మా తండ్రి పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.వాస్తవాలు ఎప్పటికైనా బయటకు వస్తాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో నాయకులను, కార్యకర్తలను అధికార పార్టీ వాళ్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని కష్టాలు పెట్టినా, మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెంట నిలబడుతున్న ప్రతి ఒక్కరికి మా కుటుంబ సభ్యులతరఫునపేరుపేరునధన్యవాదాలు.నాన్నను తమ ఇంటి బిడ్డగా, తమ కుటుంబంలో ఒక్కడిగా భావిస్తున్న సర్వేపల్లి ప్రజల ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి.కేసులు, జైళ్లు తాత్కాలికం, తిరిగి నాన్నగారు మీ అందరి ఆశీస్సులతో నిర్దోషిగా బయటకు వస్తారు. సర్వేపల్లి ప్రజలు ఎవరు అధైర్యపడి, అసహానానికి గురి కావద్దు, సమన్వయంగా ఉండండి. మా కుటుంబానికి అండగా నిలిచిన, మీ అందరి కోసం మేము నిరంతరం అందుబాటులో ఉంటాం.




# ఐటీసీ కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికుడు మృతి

### కాంట్రాక్టర్, సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యమే మృతికి కారణమా..!?

**బూర్గంపాడు మే 29 సూర్య న్యూస్ :** మండలంలోని సారపాక ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో గురువారం మధ్యాహ్నం కాంట్రాక్టు కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పద్మ ఇన్సులేషన్



వర్క్స్ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న క్యాజువల్ కార్మికుడు ప్రమాదవశాత్తు పై నుంచి జారి కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే తుది శ్వాస విడిచారు. మృతుడు చర్ల మండలం కమలాపురం గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**కాంట్రాక్టర్, సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యమే మృతికి కారణమా..!? :** ఐటీసీ కర్మాగారంలో అత్యంత సేఫ్టీ ప్రికాషన్స్ పాటిస్తారంటారు.ఐటీసీ కర్మాగారంలో కార్మికుడి మృతికి సేఫ్టీ అధికారులు, కాంట్రాక్టు నిర్లక్ష్యమే మృతికి కారణమని పక్కాగా తెలుస్తుంది. కర్మాగారంలో ప్రమాదం జరుగుతున్న సెక్యూరిటీ ఏం చేస్తుందని..? సేఫ్టీ అధికారులు ఏం చేస్తున్నారని, వీరంతా కేవలం జీతాల కోసమే పని చేస్తున్నారా అనే ప్రశ్నలు బహిర్గతంగా వినిపిస్తున్నాయి.మృతి చెందిన కార్మికుడికి సేఫ్టీ హెల్మెట్ లేనేలేదు.కాంట్రాక్టు నిర్లక్ష్యం వల్ల కార్మికుడు మృతి చెందాడు ఇది మాత్రం వాస్తవమని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గేటు లోపలికి ఎంటర్ అయితే అన్ని సేఫ్టీలు ఉండాలంటారు. పనిలోకి వెళ్తే సేఫ్టీ హెల్మెట్ తప్పనిసరని అంటారు.ఇప్పుడా కార్మికుడికి హెల్మెట్ ఎందుకు ఇవ్వలేదు హెల్మెట్ ఎందుకు లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ప్రాణం విలువ కడితే సరిపోద్దా..** కుటుంబ సభ్యులు ప్రాణం విలువ కడితే సరిపోతుందా...అతని కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేయగలరా...న్యాయం చేశామనుకుంటున్నారా... నాయకులు, కార్మికులంతా ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఒక కార్మికుడు చనిపోతే ఆ కుటుంబంలో తీరని లోటు ఏర్పడుతుంది అతని భార్య పిల్లలు అందరూ బాధపడతారు తల్లిదండ్రులకు గర్భశోకం మిగులుతుందన్నారు. ప్రమాదాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు ఉండటం సమంజసమేనా... అని కుటుంబ సభ్యులు నిలదీస్తున్నారు. కాంట్రాక్టర్లు తమ లాభాల కోసం పనిచేస్తూ కంపెనీలో కార్మికులు ప్రమాదాలకు గురవుతుంటే పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా..? అని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి ప్రమాదాలు మరోసారి పునరావృతం కాకుండా తగిన చర్యలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మహానాడుకు భారీగా తరలి వెళ్లిన

# తెలుగు తమ్ముళ్లు

**పులివెందుల టౌన్ మే 29సూర్య న్యూస్:** వైయస్సార్ కడప జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న మహానాడు చివరి రోజున జరిగే బహిరంగ సభకు పులివెందుల నుంచి వేలాది




మంది తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు.నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి తెలుగు దేశం పార్టీ నాయకులు తమ కార్యకర్తల ను తీసుకువెళ్లడం లో విజయవంతం అయ్యారు. మహిళలు సైతం బహిరంగ సభకు తరలివెళ్లారు. పులివెందుల మీదుగా అనంత జిల్లాల నుంచి భారీగా టీడీపీ శ్రేణులు తరలి వెళ్లారు.అనంత సత్యసాయి జిల్లాల నుంచి వచ్చే శ్రేణులకు పులివెందుల నియోజక వర్గంలోనీ లింగాల, సింహాద్రిపురం,పులివెందుల,తొండూరు మండల పరిధిలోని శ్రేణులకు పట్టణ సమీపంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలోను, వేముల,వేంపల్లి, చక్రాయిపేట మండలాల శ్రేణులకు నంది మండల గ్రామం వద్ద నియోజక వర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి బోజన ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గం నుంచి 15 వేల నుంచి 20 వేల వరకు టీడీపి శ్రేణులు బహిరంగ సభకు తరలివెళ్లారు.

## ఈపాస్ ,వేయింగ్ మిషన్లను తనిఖీ చేసిన

# లీగల్ మెథ్రాలజీ ఇనెస్పెక్టర్ యం.శ్రీనివాసులు

**శింగనమల మే 29 సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా వున్న చౌక దుకాణాల ఈపాస్ మిషన్లు,వేయింగ్ మిషన్ లను తనిఖీ చేస్తున్నట్లు ఆదోని లీగల్ మెథ్రాలజీ ఇనెస్పెక్టర్



యం.శ్రీనివాసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం ఎండియు వాహనాలను ఆపరేటర్లను తొలగించిన నేపథ్యంలో చౌక దుకాణ దారులకు ఆ బాధ్యతలను అప్పగిస్తుండడం తో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని చౌక దుకాణాల ఈపాస్ మిషన్లు వేయింగ్ మిషన్లను తనిఖీ నిర్వహించి మరమ్మతులు గురైన ఈ పాస్ మిషన్లను వేయింగ్ మిషన్ లను అప్పటికప్పుడే మరమ్మతులు చేసి అప్పగించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.తహశీల్దార్ కార్యాలయంలో ఈ పాస్ మిషన్లను, వేయింగ్ మిషన్లను తనిఖీలు చేసి మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు మండలంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందించే చౌక బియ్యం పథకం అక్రమాలకు తావులేకుండా సజావుగా సాగేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేయింగ్ స్కేల్ టెక్నీషియన్ మోహన్, ఈపాస్ టెక్నీషియన్ గోవిందరాజు,సర్వీష్ ఇంఛార్జ్ సురేష్ ,చౌక దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

**నెల్లూరు మే 29 సూర్య న్యూస్** మైనింగ్ కేసులో అక్రమంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు చేయడాని నెల్లూరు జిల్లా పార్టీ కార్యక్రమంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండించిన కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి.కూటమి ప్రభుత్వాన్ని ఎవరన్నా ప్రశ్నించిన , గొంతెత్తి




మాట్లాడిన అక్రమ కేసులు పెట్టి వైస్సార్సీపీ నాయకులను జైలు పాలు చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం రోజులు గడుస్తున్న రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేసులు , అక్రమ అరెస్టులు తప్ప అభివృద్ధి లేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసీపీలో యాక్టివ్ గా ఉన్న ప్రతి నాయకులు పైన , కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసి వికృత ఆనందం పొందుతున్నారు.రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో మీరు చేస్తున్న అరాచక పాలనకి , అక్రమ అరెస్టులతో వేధిస్తున్న తీరుకి ప్రతిఫలం కచ్చితంగా ఉంటుంది అని తెలిపారు ఇటువంటి అరాచకాలలో పాలుపంచుకుంటున్న ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తి లేదు. వారు చేసిన తప్పులకి ప్రతి ఒక్కరిని కోర్టుకు లాగుతాం. మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ని కలవడం జరిగింది. ఆయన ధైర్యం గా వున్నారు. జిల్లాలో పార్టీ కార్యక్రమాలలో ద్రుష్టి పెట్టి ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని మాకు దిశనిర్దేశం చేయడం జరిగింది.మద్యం కుంభకోణం పేరుతో మా పార్టీలోని ముఖ్యులను కేసులలో ఇరికించి వేధించడంతోపాటు మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారిని కూడా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు.మా పాలనలో మద్యం విధానంపై మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి సుమారు రెండు గంటలు మీడియా సమావేశం నిర్వహించి ప్రతి పాయింట్ లెక్కలతో సహా విశదీకరించి చెప్పడం జరిగింది. దానిపై మాట్లాడలేని తెలుగుదేశం నాయకులు అపనిందలు మాత్రం వేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మద్యం విధానం పేరుతో ముందుగానే కమిషన్లు మాట్లాడుకుని మద్యం షాపులకు ఆక్షన్లు నిర్వహించి అందులో మా పార్టీ నాయకుల తప్ప ఎవరు టెండర్ వేయకూడదని ముందుగానే భయపెట్టి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని ఏ విధంగా తమ నాయకులు జేబుల్లోకి పంపుతున్నారో చూస్తూనే ఉన్నాం. పేద ప్రజలకి సమయం వృధా కాకుండా వారి ఇంటి వద్దకే రేషన్ పంపించేందుకు వాహనాలను ఏర్పాటు చేస్తే వాటిని రద్దుచేసి తిరిగి రేషన్ డీలర్లకి రేషన్ పంపిణీ అప్పచెప్పారు. డీలర్లు తమకు నచ్చిన సమయంలో మాత్రమే షాపులు ఓపెన్ చేసి సరిగా రేషన్ పంపిణీ చేయకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉంది.మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈరోజు చేస్తున్న పాలనతో గ్రామాలలో తెలుగుదేశం నాయకులు తలెత్తుకోలేకపోతున్నారు. తెలుగుదేశం నాయకులు గ్రామాల్లోకి వస్తే జనం తిరగబడే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం పనిచేసేది గోరంత ప్రచారం మాత్రం కొండంతగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ తో సహా ప్రభుత్వంలోని పెద్దలంతా అమరావతి మీద దృష్టి పెట్టి నిధులు అన్ని అమరావతికి మళ్లించి వారికి డబ్బు మూటలు చెల్లించే కాంట్రాక్టర్లకు అత్యధిక రేటుకు పనులు అప్పజెప్పుతూ అందులో కమిషనర్ రూపంలో దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ద్వారా...

# రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

### రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే బత్తుల... మోదీ నాయకత్వంలో వ్యవసాయ రంగంలో చారిత్రాత్మక చర్య

**తూర్పుగోదావరి /కోరుకొండ మే 29 సూర్య న్యూస్:**




వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత కృషి సంకల్ప్ అభియాన్ (VKSA) కార్యక్రమం బుధవారం తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలంలో ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రారంభించగా, స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రైతు సమృద్ధిగా ఉంటే దేశం అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుంది. మోదీ నాయకత్వంలో



రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరుతుంది అని అన్నారు.సోయిల్ హెల్త్ కార్డుల వినియోగంసమతుల్య ఎరువుల వాడకం, ఖరీఫ్ పంటలకు అనుగుణమైన మార్గదర్శకాలు ఈ ప్రచారంలో ముఖ్య అంశాలని చెప్పారు.

**సత్కరించిన శాస్త్రవేత్తలు:-** ఈ కార్యక్రమంలో ICAR-NIRCA కలవచర్ల ప్రిన్సిపల్ సైంటిస్ట్ & హెడ్ డా. వి.ఎస్.జి.ఆర్. నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారిని శాలువాతో సత్కరించారు.మే 29 నుండి



జూన్ 12 వరకు దేశవ్యాప్తంగా వ్యవసాయ శాఖ, KVKలు మరియు ICAR పరిశోధనా సంస్థలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని అధికారులు తెలిపారు. రైతుల నుండి ప్రత్యక్ష అభిప్రాయాలను సేకరించి భవిష్యత్తు పరిశోధనలకి దోహదం చేయడమూ ఈ అభియాన్ లక్ష్యాలలో ఒకటని వివరించారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ శాఖ అధికారులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.